


అర్జున్ సమాచారం
PRGI NO: TGTEL/25/A5314
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




మంచిర్యాల హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | ఆదివారం 9, ఆగస్టు 2026 | సంపుటి :1 సంచిక : 211 | పేజీలు : 8 , వెల.2.00



శిరోమణి అకాలీ దళ్ సంచలన

## నిర్ణయం.. డీలిమిటేషన్‌కు మద్దతు ప్రకటిస్తూ..

పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీని ఇటీవల కలిసిన శిరోమణి అకాలీ దళ్ పార్టీ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ కీలక ప్రకటన చేశారు. తమ పార్టీ డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించే నిష్పక్షపాత, న్యాయమైన నియోజకవర్గాల పునర్విభజన జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అన్ని రాష్ట్రాల్లో సీట్లను ఏకరీతిగా 50 శాతం పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను సుఖ్‌బీర్ సింగ్ బాదల్ సమర్థించారు.

2



జార్ఖండ్‌లో విద్యార్థుల

## ఆందోళనలు.. సానుకూలంగా ప్రభుత్వ రెండో దఫా చర్చలు

ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్ ఘటనలకు నిరసనగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు జార్ఖండ్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే ఓసారి వారితో చర్చలు జరపగా.. తాజాగా శనివారం రెండో దఫా చర్చలు నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలు సహా పలు అంశాలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు.

2




2

ఆ సూసైడ్ నోట్ ఎక్కడ..?

## ఉదయ్ కృష్ణారెడ్డిని ప్రశ్నించిన సీపీ సజ్జనార్

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసులో ట్విస్ట్ నెలకొంది. సూసైడ్ నోట్, ఆధారాలున్న ఐఫోన్ మాయమయ్యాయి ఈ కేసుపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయనను సీపీ సజ్జనార్ ఈరోజు (శనివారం) విచారించారు. అయితే, తాను రాసిన సూసైడ్ నోట్‌ను ఉదయ్ కృష్ణారెడ్డి మాయం చేశాడు. ఈ నోట్‌లో అన్ని ఆధారాలను ఐఫోన్‌లో పొందపరిచానని ఆయన రాశాడు.



దేశ రాజధానిలో ఐఐటీ ఢిల్లీ 57వ స్నాతకోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేశారు. సుమారు 3 వేల మందికి పైగా గ్రాడ్యుయేట్లు ఈ స్నాతకోత్సవంలో డిగ్రీలు అందుకోగా.. వారిలో 587 మంది పీహెచ్‌డీ అభ్యర్థులు ఉన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రెసిడెంట్స్ గోల్డ్ మెడల్, డైరెక్టర్స్ గోల్డ్ మెడల్, శంకర్ దయాళ్ శర్మ గోల్డ్ మెడల్ సహా పర్ఫెక్ట్ టెన్ గోల్డ్ మెడల్స్‌ను కూడా ప్రదానం చేశారు మోదీ. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తూ.. 'ఐఐటీ విద్యార్థులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది.

డిగ్రీలు మాత్రమే కాదు.. దేశ స్వప్నాన్నీ

# సాకారం చేయాలి

- 'ఐఐటీ విద్యార్థులను కలుసుకోవడం సంతోషంగా ఉంది
- ఇవాళ్టి నుంచి మీ కొత్త ప్రయాణం ప్రారంభమైంది
- అనుకున్న గమ్యాన్ని చేరేందుకు కష్టపడి పనిచేయాలి
- విద్య, నైపుణ్యాలను దేశ అభివృద్ధికి ఉపయోగించాలి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ




పెద్ది సుదర్శన్ కుటుంబానికి కేసీఆర్

## అండ.. రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం



2

దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారు. పెద్ది కుటుంబానికి పార్టీ తరఫున రూ.2.25 కోట్ల ఆర్థిక సాయాన్ని అందజేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో కోటి రూపాయలు, వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లి అమృతమ్మ బాగోగుల కోసం మరో రూ.25 లక్షలు ఇచ్చి అండగా నిలవాలని అధినేత నిర్ణయించారు. పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తూ అండగా నిలుస్తుందని కేసీఆర్ భరోసా ఇచ్చారు.

అమ్మాయిలూ.. ఆ ఆఫర్ల వలలో

## పడకండి.. జాగ్రత్త: సీపీ సజ్జనార్

అమ్మాయిలూ.. రెంట్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల వలలో పడకండి.. జాగ్రత్త అని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ (ఎఎసవతీఖఝఎఖస జూ ాఖయియిఖఅఖతీ) హెచ్చరించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రెంట్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల వెనుక సైబర్ మోసం ఉందని వ్యాఖ్యానించారు. కొత్త డేటింగ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారని పేర్కొన్నారు.

2



హైడ్రాలో ఉద్యోగాల కోసం వస్తే

## అవమానిస్తారా..

2



హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీకి వచ్చిన నిరుద్యోగులను అవమానించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. విద్యార్థులు, నిరుద్యోగులు అంటే ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష అంటూ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తూ.. 32 నెలలు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు.

ఆ వంద మంది ఎమ్మెల్యేలు

## ముఖ్యమంత్రులుగా వ్యవహరిస్తున్నారు: సిపిఐ నారాయణ

**అమరావతి:**

సిపిఐ నేత నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో అవినీతి పెరిగింది ఆరోపణలు చేశారు. వంద మంది ఎమ్మెల్యేలు వారికి వారే ముఖ్యమంత్రులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మార్పు రావాలి, మార్పు కావాలి అనే నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ నిరసన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సిపిఐ నేత నారాయణ మీడియాతో మాట్లాడారు. ఇసుక నుంచి సబ్ రిజిస్ట్రార్ల వరకు అవినీతి పెరిగిపోయిందని దుయ్యబట్టారు. గతంలో రూ.100 అడిగితే, ఇప్పుడు రూ.150 అడుగుతున్నారని చురకలంటించారు. అధికారులతో పాటు రాజకీయ అవినీతి కూడా బాగా పెరిగిపోయిందని నారాయణ విమర్శలు గుప్పించారు. కేంద్ర నుంచి మొదలు పెడితే రాష్ట్రం వరకు అన్ని చోట్ల అవినీతి ఉందని ఆరోపణలు చేశారు. మార్పునకు నాంది పలకాలని పిలుపునిచ్చారు.



# డిగ్రీలు మాత్రమే కాదు.. దేశ స్వప్నాన్నీ సాకారం చేయాలి

**'ఐఐటీ విద్యార్థులను కలుసుకోవడం సంతోషంగా ఉంది**

**ఇవాళ్టి నుంచి మీ కొత్త ప్రయాణం ప్రారంభమైంది**

**అనుకున్న గమ్యాన్ని చేరేందుకు కష్టపడి పనిచేయాలి**

**విద్య, నైపుణ్యాలను దేశ అభివృద్ధికి ఉపయోగించాలి**

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ**

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి



దేశ రాజధానిలో ఐఐటీ ఢిల్లీ 57వ స్నాతకోత్సవ కార్యక్రమం



శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేశారు. సుమారు 3 వేల మందికి పైగా గ్రాడ్యుయేట్లు ఈ స్నాతకోత్సవంలో డిగ్రీలు అందుకోగా.. వారిలో 587 మంది పీహెచ్‌డీ అభ్యర్థులు ఉన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రెసిడెంట్స్ గోల్డ్ మెడల్, డైరెక్టర్స్ గోల్డ్ మెడల్, శంకర్ దయాళ్ శర్మ గోల్డ్ మెడల్ సహా పర్ఫెక్ట్ టెన్ గోల్డ్ మెడల్స్‌ను కూడా ప్రదానం చేశారు మోదీ. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తూ.. 'ఐఐటీ విద్యార్థులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఇవాళ్టి నుంచి మీ కొత్త ప్రయాణం ప్రారంభమైంది' అని అన్నారు. విద్యార్థులు కేవలం డిగ్రీలు తీసుకోవడం లేదని.. దేశ స్వప్నాలను సాకారం చేసే బాధ్యతను స్వీకరిస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థి మనసులో ఎన్నో ఆలోచనలు, కలలు, లక్ష్యాలు ఉంటాయన్న ప్రధాని.. లక్ష్యాలు వేర్వేరుగా ఉన్నప్పటికీ, తాము అనుకున్న గమ్యాన్ని చేరేందుకు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఐఐటీల్లో పొందిన విద్య, నైపుణ్యాలను దేశ అభివృద్ధికి ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐఐటీ ఢిల్లీ సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరమ్ ప్రజ్ఞ' ఏఐ ఆధారిత హైపెర్ఫార్మెన్స్ సూపర్ కంప్యూటింగ్ సదుపాయాన్ని వర్చువల్ ప్రారంభించారు. కృత్రిమ మేధ, పరిశోధన, ఆవిష్కరణల రంగాల్లో దేశ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు ఈ సదుపాయం దోహదపడనుంది. ఈ ఏడాది స్నాతకోత్సవంలో ఐఐటీ ఢిల్లీలో కొత్తగా ప్రారంభించిన ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ, ఎంఎస్సీ, బయోలాజికల్ సైన్సెస్, ఎంప





కల్చర్, సొసైటీ అండ్ థాట్ కోర్సుల తొలి బ్యాచ్ విద్యార్థులు కూడా డిగ్రీలు అందుకున్నారు.

## శిరోమణి అకాలీ దళ్ సంచలన నిర్ణయం.. డీలిమిటేషన్‌కు మద్దతు ప్రకటిస్తూ..

ఢిల్లీ: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీని ఇటీవల కలిసిన శిరోమణి అకాలీ దళ్ పార్టీ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ కీలక ప్రకటన చేశారు. తమ పార్టీ డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించే నిష్పక్షపాత, న్యాయమైన నియోజకవర్గాల పునర్విభజన జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అన్ని రాష్ట్రాల్లో సీట్లను ఏకరీతిగా 50 శాతం పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను సుఖ్‌బీర్ సింగ్ బాదల్ సమర్థించారు.మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనను తక్షణమే చేపట్టాలని శిరోమణి అకాలీ దళ్ అధ్యక్షుడు పేర్కొన్నారు. తమ పార్టీ సిక్కుల బోధనల నుంచి స్ఫూర్తి పొందిందని.. మహిళల గౌరవం, సమానత్వం, సమాన హక్కుల కోసం సిక్కు గురువులు పోరాడారని చెప్పారు. శిరోమణి గురుద్వారా పర్బంధక్ కమిటీ సభలో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా ఇప్పటికే తమ పార్టీ అందరికీ ఆదర్శంగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెడతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో ప్రధాని మోదీతో భేటీ అనంతరం డీలిమిటేషన్‌కు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ మద్దతు ప్రకటించడంతో రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. కాగా, లోక్‌సభలో శిరోమణి అకాలీ దళ్ పార్టీకి ఒక స్థానం ఉంది.

## జార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళనలు.. సానుకూలంగా ప్రభుత్వ రెండో దఫా చర్చలు

రాంచీ: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్ ఘటనలకు నిరసనగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు జార్ఖండ్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే ఓసారి వారితో చర్చలు జరపగా.. తాజాగా శనివారం రెండో దఫా చర్చలు నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలు సహా పలు అంశాలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. చర్చల అనంతరం మాట్లాడిన విద్యార్థులు.. ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. అయితే, తమ డిమాండ్లపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఎదురుచూస్తున్నట్లు నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థులు పేర్కొన్నారు.కాగా, జార్ఖండ్‌లో ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్ ఘటనలకు నిరసనగా విద్యార్థులు 15 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో నిరసన దీక్షలు, ధర్నాలు కొనసాగుతున్నాయి. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేూాజ), జార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (జేూాజ-జ+ూ) నిర్వహించిన పలు పోటీ పరీక్షల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఈ సందర్భంగా వారు ఆరోపిస్తున్నారు. 14వ జేపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష పేపర్లతో పాటు అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లు లీక్ కావడంపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నమోదైన పేపర్ లీక్ కేసులపై సీఐడీ విచారణ సక్రమంగా జరగడం లేదని, నామమాత్రంగానే దర్యాప్తు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా 14వ జేపీఎస్సీ కంబైన్డ్ ప్రిలిమినరీ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, గత ఏడేళ్లుగా జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ ద్వారా నిర్వహించిన అన్ని నియామక పరీక్షలపై సీబీఐ లేదా ఈడీ వంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు. పరీక్షా విధానంలో మరింత పారదర్శకత తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అందుకు ఓఎంఆర్ షీట్లలో ఐదో ఆప్షన్‌గా 'చీశీ ్‌వఎజ్‌వఁ' అనే ఎంపికను చేర్చాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆ సూసైడ్ నోట్ ఎక్కడ..? ఉదయ్ కృష్ణారెడ్డిని ప్రశ్నించిన సీపీ సజ్జనార్


హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసులో ట్విస్ట్ నెలకొంది. సూసైడ్ నోట్, ఆధారాలున్న ఐఫోన్ మాయమయ్యాయి ఈ కేసుపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయనను సీపీ సజ్జనార్ ఈరోజు (శనివారం) విచారించారు. అయితే, తాను రాసిన సూసైడ్ నోట్‌ను ఉదయ్ కృష్ణారెడ్డి మాయం చేశాడు. ఈ నోట్‌లో అన్ని ఆధారాలను ఐఫోన్‌లో పొందపరిచానని ఆయన రాశాడు. ఆ ఐ ఫోన్‌ను కూడా మాయం చేసినట్లుగా పోలీసులు గుర్తించారు.సూసైడ్ నోట్‌లో రాసిన వివరాల గురించి ప్రశ్నించినా ఉదయ్ కృష్ణారెడ్డి సమాధానం ఇవ్వలేదని తెలుస్తోంది. సూసైడ్ నోట్‌ను తాగిన మైకంలో రాశానని ఆయన కస్టడీలో చెప్పాడు. ఆ నోట్ ఇప్పుడు ఎక్కడ ఉందో తనకు తెలీదని ఉదయ్ కృష్ణారెడ్డి అంటున్నాడు. సూసైడ్ నోట్ ఎక్కడ ?? నోట్ బయటకు ఎలా వచ్చిందని సీపీ సజ్జనార్ ప్రశ్నించారు. దానికి కూడా ఉదయ్ కృష్ణారెడ్డి నోరు మెదపలేదని సమాచారం.

## పెద్ది సుదర్శన్ కుటుంబానికి కేసీఆర్ అండ.. రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం

హైదరాబాద్,

దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారు. పెద్ది కుటుంబానికి పార్టీ తరఫున రూ.2.25 కోట్ల ఆర్థిక సాయాన్ని అందజేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో కోటి రూపాయలు, వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లి అమృతమ్మ బాగోగుల కోసం మరో రూ.25 లక్షలు ఇచ్చి అండగా నిలవాలని అధినేత నిర్ణయించారు. అంతటితో కాకుండా పిల్లల భవిష్యత్తు, వారి చదువు తదితర కుటుంబ సంక్షేమానికి సంబంధించి పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తూ అండగా నిలుస్తుందని కేసీఆర్ భరోసా ఇచ్చారు.పార్టీ సీనియర్లు, వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించిన అనంతరం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి దశదినకర్మల కార్యక్రమాలు ముగిసిన తర్వాత జిల్లా పార్టీ ముఖ్యులు కూర్చొని వారి కుటుంబానికి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటారని, ఎల్లకాలం వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భరోసా ఇచ్చారు.



## అమ్మాయిలూ.. ఆ ఆఫర్ల వలలో పడకండి.. జాగ్రత్త: సీపీ సజ్జనార్

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

అమ్మాయిలూ.. రెంట్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల వలలో పడకండి.. జాగ్రత్త అని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ (ఎఎవతీుఎుఎ జూ ుయయిుఖుతీ) హెచ్చరించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రెంట్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల వెనుక సైబర్ మోసం ఉందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సజ్జనార్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అమ్మాయిలు, యువతులే టార్గెట్‌గా సైబర్ కేటుగాళ్లు కొత్త డేటింగ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్‌లో ఆకర్షణీయమైన పోస్టర్లతో సైబర్ క్రిమినల్స్ యువతులకు వల వేస్తున్నారని తెలిపారు. - రూ.1,249 అంటూ ప్యాకేజీలు ప్రకటించారని తెలిపారు. షాపింగ్, ఈవెంట్లు, పెళ్లిళ్లకు తోడుగా వస్తామంటూ వివిధ ధరలతో సైబర్ క్రిమినల్స్ ఆఫర్లు ఇచ్చారని



వెల్లడించారు.పదిగంటల ఫుల్ డే ప్యాకేజీ రూ.4,499 అంటూ సైబర్ కేటుగాళ్లు ప్రచారం చేశారని సీపీ సజ్జనార్ తెలిపారు. ఏఐతో రూపొందించిన లేదా ఇంటర్నెట్ నుంచి సేకరించిన హ్యాండ్సమ్ యువకుల ఫొటోలతో ఫేక్ ప్రొఫైల్స్ సృష్టించారని చెప్పుకొచ్చారు. ఈ మెసేజ్ చేసిన అమ్మాయిలతో తియ్యటి మాటలతో చాటింగ్ చేస్తారని.. ఆపై అసలు మోసం ఉంటుందని అన్నారు. బుకింగ్ కన్ఫర్మేషన్, సెక్యూరిటీ డిపాజిట్, అడ్వాన్స్ పేరుతో డబ్బులు వసూలు చేస్తారని చెప్పుకొచ్చారు. డిజిటల్ వాలెట్లు, క్యూఆర్ కోడ్ల ద్వారా వేలాది రూపాయలను సైబర్ కేటుగాళు దోచుకుంటున్నారని వెల్లడించారు.

### వ్యక్తిగత వివరాలు, ఫొటోలు షేర్ చేయొద్దు..

డబ్బులు తీసుకున్న తర్వాత అకౌంట్లు బ్లాక్ చేసి సైబర్ క్రిమినల్స్ మాయం అవుతారని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. చాటింగ్ సమయంలో సేకరించిన ఫోన్ నంబర్లు, ఫొటోలతో బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడే అవకాశం ఉందని వార్నింగ్ ఇచ్చారు. అపరిచిత వ్యక్తులను నమ్మి నేరుగా కలిస్తే ట్రాప్ చేసే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఇలాంటి మోసపూరిత ప్రకటనలపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారని వివరించారు. మోసాలకు పాల్పడుతున్న సైబర్ క్రిమినల్స్‌పై వేగంగా దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆకర్షణీయమైన ఆఫర్లను చూసి ముందస్తుగా ఒక్క రూపాయి కూడా చెల్లించొద్దని వార్నింగ్ ఇచ్చారు. అపరిచిత వ్యక్తులతో చాటింగ్, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు షేర్ చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల సోషల్ మీడియా, ఆన్‌లైన్ పరిచయాలపై అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనార్ సూచించారు.

## హైడ్రాలో ఉద్యోగాల కోసం వస్తే అవమానిస్తారా..

### నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాల్సిందే: హరీశ్ రావు

హైదరాబాద్,

హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీకి వచ్చిన నిరుద్యోగులను అవమానించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. విద్యార్థులు, నిరుద్యోగులు అంటే ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష అంటూ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తూ.. 32 నెలలు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు.

### హరీశ్ రావు పోస్ట్..

'విద్యార్థులు, నిరుద్యోగులు అంటే మీ ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష రేవంత్ రెడ్డి? అధికారం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను నెత్తిన పెట్టుకున్నారు. ఉద్యోగాలు ఇస్తామని హామీలు గుప్పించారు. ఇప్పుడు అదే నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రోడ్ల మీదకు వస్తే వారి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? హైడ్రాలో కేవలం 150 డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు తరలివచ్చారు. ఇది నిరుద్యోగుల తప్పా? లేక ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన మీ ప్రభుత్వం తప్పా? ఇంజినీరింగ్ చదివిన విద్యార్థులను ముఖ్యమంత్రి స్థాయిలో 'క్రిమినల్ వేస్ట్' అని అవమానించడం, ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులను అధికారులు దుర్భాషలాడటం చూస్తుంటే 'యథా రాజా.. తథా అధికారులు' అన్న సామెత గుర్తుకొస్తోంది. అధికారుల నోటివెంట ఇలాంటి మాటలు రావడం మరింత బాధాకరం. ఉద్యోగం కోసం వచ్చిన యువతను గౌరవంగా చూడాల్సిన అధికారులు వారినే అవమానిస్తే ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నట్టు?అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. 32 నెలలు దాటింది, ఆ హామీ ఏమైంది?' అని ప్రశ్నించారు.'రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీ చేసి ఉంటే.. ఈరోజు 150 డ్రైవర్ పోస్టుల కోసం వేలాది మంది నిరుద్యోగులు ఇలా క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేదా? నీ రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్. నీ జాబ్ క్యాలెండర్ బోగస్. నిరుద్యోగులకు నువ్వు ఇచ్చిన హామీలు బోగస్. మీ పాలనలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతలో నిరాశ పెరుగుతోంది. నోటిఫికేషన్లు సక్రమంగా రాకపోవడంతో పీజీ, పీహెచ్డీ వంటి ఉన్నత విద్య చదివిన యువత కూడా చిన్నచిన్న పోస్టుల కోసం పోటీ పడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ఉద్యోగాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం.. జాబ్స్ ఇవ్వడం లేదు. భరోసా ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి ఏకంగా విద్యార్థులపైనే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి.. నిరుద్యోగులు మీపై జాలి అడగడం లేదు. మీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడుగుతున్నారు. ఉద్యోగం అడగడం నేరం కాదు. ప్రశ్నించడం నేరం కాదు. ప్రభుత్వాన్ని నిలదీయడం నేరం కాదు. ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వం కనీసం ఉద్యోగం కోసం వచ్చిన నిరుద్యోగులను గౌరవించడం నేర్చుకోవాలి. ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులపై అనుచితంగా, అసభ్యంగా మాట్లాడిన అధికారులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. వారిని అవమానించినందుకు విద్యార్థి, నిరుద్యోగలోకానికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి' అంటూ ఎక్స్‌లో హరీశ్ రావు పోస్ట్ చేశారు.



# యువ పారిశ్రామికవేత్తల వినూత్న ఆవిష్కరణ

## మైసీలియం, వ్యవసాయ వ్యర్థాలతో 'ఫంగీ లెదర్'

### పర్యావరణహిత ప్రత్యామ్నాయ తోలు తయారీ

### రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు.. ప్రత్యేక ప్రదర్శన

**న్యూఢిల్లీ,**

బూట్లు, బ్యాగులు, బెల్టులు, జాకెట్లు, వాహనాల సీట్లు ఇలా మనం రోజూ ఉపయోగించే ఎన్నో వస్తువుల తయారీలో జంతువుల తోలును విస్తృతంగా వినియోగిస్తుంటారు. అయితే దీనికోసం లక్షలాది జంతువులు బలవుతుండగా, పర్యావరణ కాలుష్యం కూడా పెరుగుతోంది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నంలో ఒడిశాకు చెందిన ఓ స్టార్టప్ వినూత్న ఆవిష్కరణ చేసింది. శిలీంధ్రాల (ఫంగస్)లోని భాగమైన మైసీలియం, వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి జంతు తోలుకు ప్రత్యామ్నాయంగా 'ఫంగీ లెదర్'ను అభివృద్ధి చేసింది. ఈ పర్యావరణహిత ఉత్పత్తి ఇప్పుడు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనలో ప్రశంసలు అందుకుంది. ఒడిశాకు చెందిన అర్బన్–హైఫ్ బయోసైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే స్టార్టప్‌ను యువ పారిశ్రామికవేత్తలు నిషరాజ్ మహాపాత్ర, వివేక్ సింగ్ అనే ఇద్దరు స్నేహితులు స్థాపించారు. పర్యావరణాన్ని కాపాడుతూ ఫ్యాషన్ రంగంలో మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో వీరు ఈ సాంకేతికతను అభివృద్ధి చేశారు. శిలీంధ్రాల్లోని ప్రధాన భాగమైన మైసీలియంను ప్రత్యేక పద్ధతిలో పెంచి, దానిని సాగే గుణం కలిగిన తోలుగా మార్చే ప్రక్రియను రూపొందించారు. దీనివల్ల జంతు తోలు, సింథటిక్



లెదర్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించగల నాణ్యమైన బయో మెటీరియల్‌ను తయారు చేస్తున్నారు. ఈ వినూత్న ఉత్పత్తికి ఇప్పటికే విశేష గుర్తింపు లభించింది. రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రదర్శనలో ఈ స్టార్టప్ తమ ఉత్పత్తులను ప్రదర్శించగా ప్రశంసలు అందుకుంది. పర్యావరణ పరిరక్షణ, ఆధునిక బయోటెక్నాలజీ కలయికతో రూపొందిన ఈ ఫంగీ లెదర్ భవిష్యత్తులో ఫ్యాషన్ పరిశ్రమకు కొత్త దిశ చూపుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం ఈ స్టార్టప్ తయారు చేస్తున్న ఫంగీ లెదర్‌తో బ్యాగులు, బూట్లు, పర్సులు, బెల్టులు, వాచ్ పట్టీలు, దుస్తులు వంటి ఉత్పత్తులను రూపొందిస్తున్నారు. భవిష్యత్తులో ఫర్నిచర్, ఇంటీరియర్ డిజైన్, ఆటోమొబైల్ పరిశ్రమ, లైఫ్‌స్టైల్ ఉత్పత్తుల తయారీలో కూడా దీనిని వినియోగించే అవకాశాలు ఉన్నాయని సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. అంతేకాదు, ఈ బయో మెటీరియల్‌ను ప్యాకేజింగ్, నిర్మాణ రంగం, ఇన్సులేషన్ మెటీరియల్స్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లకు ప్రత్యామ్నాయంగా కూడా ఉపయోగించవచ్చని వారు పేర్కొంటున్నారు. ఫంగీ లెదర్ తయారీ తర్వాత మిగిలిపోయే సేంద్రియ పదార్థాలను కూడా పూర్తిగా రీసైకిల్ చేయడం వల్ల వ్యర్థాలు దాదాపు ఉండవు. ఈ వినూత్న ఉత్పత్తి తయారీకి వరి పొట్టు, చెక్క ముక్కలు వంటి వ్యవసాయ వ్యర్థాలను వినియోగిస్తారు. ముందుగా వాటిని క్రిమిరహితం చేసి, ప్రయోగశాలలో తయారుచేసిన ప్రత్యేక పోషక మాధ్యమంతో కలుపుతారు. అనంతరం నియంత్రిత ఉష్ణోగ్రత, తేమ ఉన్న గదిలో పెద్ద ట్రేలలో ఉంచుతారు. కొన్ని రోజుల తర్వాత మైసీలియం క్రమంగా పెరిగి మొత్తం ఉపరితలాన్ని ఆక్రమిస్తుంది. సుమారు 20 రోజుల తర్వాత ఇది దట్టమైన పీచు నిర్మాణంగా మారుతుంది. దాదాపు 30 రోజుల తర్వాత ఆ పొరను సేకరించి, ప్రత్యేక ప్రక్రియల ద్వారా శుద్ధి చేసి, సాగే గుణం కలిగిన తోలుగా మారుస్తారు. చివరగా దీనిని అవసరానికి అనుగుణంగా రంగులు, ఫినిషింగ్ ఇచ్చి మార్కెట్‌కు సిద్ధం చేస్తారు.

# విశాఖపట్నంలో ఇవాళ భారీ ఉద్యోగ మేళా!

**విశాఖపట్నం,**

విశాఖపట్నం జిల్లా పరిపాలన యంత్రాంగం, జిల్లా ఉపాధి కార్యాలయం కలిసి నేడు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నాయి. నేషనల్ కెరీర్ సర్వీస్ సహకారంతో ఉదయం 10 గంటలకు ఇది ప్రారంభం అవుతుంది. కంచరపాలెం బాలికల ఐటీఐ క్యాంపస్‌లో ఉన్న.. జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం ప్రాంగణంలో ఇది జరుగుతుంది. దేశీయ, రాష్ట్రస్థాయి ప్రైవేట్ సంస్థల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హులైన అభ్యర్థులను ఉద్యోగాల కోసం ఎంపిక చేస్తారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# నేడు పింఛనుదారుల మహాధర్నా

**హైదరాబాద్,**

: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం నేడు ఆగస్టు 7న మహాధర్నాకు పిలుపునిచ్చారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, పీఆర్సీ అమలు, హెల్త్ స్కీమ్ మెరుగుదల వంటి ప్రధాన డిమాండ్లతో ఈ ఆందోళన చేపడుతున్నారు. వృద్ధాప్యంలో ఉన్న తమను ప్రభుత్వం విస్మరించడం సరికాదనీ, తక్షణమే జోక్యం చేసుకుని డిమాండ్లను నెరవేర్చాలని వారు కోరుతున్నారు. రాజధాని హైదరాబాద్‌తో పాటుగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల దగ్గర ఈ నిరసన కార్యక్రమాలు జరగనున్నాయి. న్యాయమైన తమ హక్కుల కోసం చేస్తున్న ఈ పోరాటంలో ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే, రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని పింఛనుదారుల సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.

# హిందూజా సోదరులకు ఊరట

### బోఫోర్స్ కేసును కొట్టేసిన సుప్రీం

### 40 ఏళ్ల బోఫోర్స్ కేసుకు పడిన తెర

**న్యూఢిల్లీ,**

దాదాపు నాలుగు దశాబ్దాలుగా దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా నిలిచిన బోఫోర్స్ కుంభకోణం కేసుకు తెరపడింది. దీని నుంచి హిందూజా సోదరులకు ఊరట కల్పిస్తూ ఢిల్లీ హైకోర్టు 2005లో ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన చివరి పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో ఈ కేసుకు సంబంధించిన న్యాయపరమైన ప్రక్రియ పూర్తిగా ముగిసింది. జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ వినోద్ కె. చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. విచారణ వాయిదా వేయాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరినా, కోర్టు అంగీకరించలేదు. ఇప్పటికే చాలా కాలం గడిచిందని పేర్కొంటూ పిటిషన్‌ను తిరస్కరించింది. విచారణ సందర్భంగా "హిందూజా సోదరులు, సీబీఐ వ్యవహారం ఇంకా ఎందుకు కొనసాగుతోంది? అన్ని కేసులను హైకోర్టు కొట్టేసింది కదా. ఇంకా ఎంతకాలం ఈ వ్యవహారం కొనసాగుతుంది?" అని జస్టిస్ పార్దీవాలా వ్యాఖ్యానించారు. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది 1986లో ఈ ఒప్పందం జరిగిందని వివరించే ప్రయత్నం చేసినా, ధర్మాసనం మరిన్ని వాదనలు వినేందుకు నిరాకరించింది. 2005 మే 31న ఢిల్లీ హైకోర్టు హిందూజా సోదరులు శ్రీచంద్, గోపీచంద్, ప్రకాశ్ హిందూజాలతో పాటు స్వీడన్‌కు చెందిన ఏబీ బోఫోర్స్ కంపెనీపై ఉన్న క్రిమినల్ కేసులను కొట్టివేసింది. అప్పట్లో దర్యాప్తు తీరుపై కూడా సీబీఐని హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఆ తీర్పును సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన అప్పీల్‌ను కూడా సుప్రీంకోర్టు 2018లో తిరస్కరించింది. అప్పీల్ దాఖలులో 4,522 రోజుల ఆలస్యం జరిగిందని పేర్కొంటూ దానిని స్వీకరించలేదు. 1986లో భారత ప్రభుత్వం స్వీడన్‌కు చెందిన ఏబీ బోఫోర్స్ సంస్థతో రూ.1,437 కోట్ల విలువైన 400 హోవిట్జర్ గన్‌ల కొనుగోలు ఒప్పందం చేసుకుంది. 1987లో ఈ ఒప్పందంలో అక్రమ కమీషన్లు చెల్లించారనే ఆరోపణలు వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం చెలరేగింది. అనంతరం సీబీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. తాజాగా సుప్రీంకోర్టు చివరి పిటిషన్‌ను కూడా కొట్టివేయడంతో బోఫోర్స్ కేసు చట్టపరంగా ముగిసినట్లైంది.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

### దీక్షా శిబిరాలపై దాడులు సరికాదు

### రాజకీయ ఉన్మాదానికి ఇది పరాకాష్ఠ

### బొత్స సత్యనారాయణ మండిపాటు

**విజయవాడ,**

డీఎస్సీలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ వైసీపీ చేపడుతున్న రిలే నిరాహార దీక్షా శిబిరాలపై దాడులు చేయించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విజయవాడలో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు నేతృత్వంలోని దీక్షా శిబిరంపై దాడి చేసి టెంట్లు ధ్వంసం చేయడం, కార్యకర్తలు, మహిళలపై రాళ్లు, కోడిగుడ్లతో దాడులు చేయడం రాజకీయ ఉన్మాదానికి పరాకాష్ఠ అని ఆయన వ్యాఖ్యానించారు. దీక్షా శిబిరం టెంట్‌పై మూత్ర విసర్జన చేయడం, మల్లాది విష్ణును వ్యాన్‌లో తరలిస్తుంటే జెండా కర్రతో దాడికి తెగబడటం రాష్ట్రంలో శాంతిభద్రతల క్షీణతకు అద్దం పడుతోందన్నారు. దాడులను అడ్డుకోవాల్సిన పోలీసులే బాధితులైన వైసీపీ నాయకులను అరెస్ట్ చేయడం విచారకరమని బొత్స విమర్శించారు. డీఎస్సీ నియామకాల అక్రమాలపై ప్రభుత్వం సీబీఐ విచారణ జరిపించాలని, ఈ దందాకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దాడులు చేసిన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వం ఎంతగా అణచివేయాలని చూసినా ప్రజా సమస్యలపై తమ పోరాటం ఆగేది లేదని బొత్స స్పష్టం చేశారు.

# టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్‌గా నవీన్ పెత్తెం

**హైదరాబాద్,**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)లో పలు కీలక నియామకాలు జరిగాయి. టీపీసీసీ సోషల్ మీడియా విభాగానికి నూతన చైర్మన్‌గా నవీన్ పెత్తెంను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నియమించింది. అలాగే మీడియా, పబ్లిసిటీ విభాగం చైర్మన్‌గా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఈ నియామకాలకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదం తెలిపారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సోషల్ మీడియా విభాగం కోఆర్డినేటర్‌గా పనిచేసిన నవీన్ పెత్తెం, ప్రస్తుతం రాష్ట్ర రవాణా అథారిటీలో సభ్యుడిగా కూడా ఉన్నారు. ఆయనతో పాటు సోషల్ మీడియా విభాగానికి కన్వీనర్లుగా కె.ఉజ్వల్ రెడ్డి, పి.వంశీకృష్ణలను నియమించారు. అంబాల శివకుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, వీరాపురం రామ్ లక్ష్మణ్, గీత అయినాల, ఎండీ అబిద్ అలీ, సుశీల్ కుమార్‌లను కోఆర్డినేటర్లుగా ఎంపిక చేశారు. అయితే, సోషల్ మీడియా విభాగం కోఆర్డినేటర్ పదవిని స్వీకరించేందుకు గీత అయినాల నిరాకరించారు. ప్రస్తుతం టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్స్ కన్వీనర్‌గా ఉన్న ఆమె, ఈ నియామకం పట్ల ధన్యవాదాలు తెలుపుతూనే, ఈ పదవిని తాను స్వీకరించడం లేదని 'ఎక్స్' ద్వారా ప్రకటించారు. తన పేరును జాబితా నుంచి తొలగించాలని నవీన్ పెత్తెంను కోరారు. ఆమె నిరాకరణకు గల కారణాలు వెంటనే తెలియరాలేదు. మరోవైపు, నవీన్ పెత్తెం నియామకంపై భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మద్దతుదారులు విమర్శలు గుప్పించారు. కొత్త బాధ్యతలపై ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ.. తనకు ఈ అవకాశం కల్పించిన ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ వాణిని తెలంగాణ అంతటా బలంగా వినిపిస్తానని ఆయన పేర్కొన్నారు.

# సమకూరనున్న పరికరాల వివరాలు

బిఎఫ్‌సి ఆమోదం మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఈ) ఆసుపత్రుల్లో రూ.27 కోట్ల వ్యయంతో కీలకమైన 235 ఐసియూ వెంటిలేటర్లు సమకూరనున్నాయి. నవజాత శిశువుల ఆరోగ్య భద్రత కోసం డిఎంఈ ఆసుపత్రులకు రూ.11.50 కోట్ల వ్యయంతో 38 నియోనేటల్ వెంటిలేటర్లు లభించనున్నాయి. క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించే ప్రయత్నంలో భాగంగా క్షయ వ్యాధి పరీక్షల కోసం రూ. 22 కోట్ల వ్యయంతో ఏఐ ఆధారంగా పనిచేసే 100 పోర్టబుల్ హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే మెషీన్లను కొనుగోలు చేయనున్నారు. రూ. 70 లక్షల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీల కోసం 26 ఆటోమెటిక్ హెమటాలజీ ఎనలైజర్లు, క్రిటికల్ కేర్ బ్లాకుల కోసం రూ. 1కోటి వ్యయంతో వివిధ పరికరాలు, రూ. 30 లక్షల వ్యయంతో ఐ బ్యాంకుల కోసం వివిధ పరికరాలు, ఔషధ నాణ్యత పరీక్షల కోసం రూ. 70 లక్షల వ్యయంతో స్పెక్ట్రో మీటర్లు మరియు సెమీ మైక్రో ఎనలిటికల్ వెయింగ్ పరికరాలను కొనుగోలు చేసేందుకు బిఎఫ్‌సి ఆమోదించింది. వైద్యారోగ్య శాఖ కార్యదర్శి శ్రీ జి. వీరపాండియన్ అధ్యక్షతన పలువురు ఉన్నతాధికారులతో కూడిన బిఎఫ్‌సి ఈమేరకు వైద్య పరికరాల కొనుగోలును ఆమోదించింది

# జాబ్ చార్ట్ అమలులో నిర్లక్ష్యానికి ఆస్కారం ఇవ్వకూడదు

### వృత్తిపట్ల నిబద్ధత ఉండాలి, క్రమశిక్షణతో పనిచేయాలి

### నూతన ఆయుష్ వైద్యులకు కమిషనర్ రోణంకి గోపాల్ కృష్ణ హితవు

**విజయవాడ,**

నూతనంగా విధుల్లో చేరిన ఆయుష్ వైద్యులు ప్రజాసేవనే పరమావధిగా భావించి, వృత్తిపట్ల పూర్తి నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాల్ కృష్ణ సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా సేవలందించడంతో పాటు ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. నేషనల్ ఆయుష్ మిషన్ (ఎన్ఏఎం – ఔంఓ) ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన హోమియో, యునానీ వైద్యులకు విజయవాడ ఆటోనగర్‌లోని ఆయుష్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమం రెండో రోజు ఆయన మాట్లాడారు. నూతన వైద్యులకు విధులు, బాధ్యతలు, జాబ్ చార్ట్‌పై సమగ్ర అవగాహన కల్పించారు. ఆయుష్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లు (ఏహెచ్‌డబ్ల్యూసీ – ంఊచిఅ) నిర్వహణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ప్రజారోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయడం ప్రతి వైద్యుడి బాధ్యత అని చెప్పారు. జాబ్ చార్ట్‌లో నిర్దేశించిన విధులను తప్పనిసరిగా పాటిస్తూ, సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సూచించారు.ప్రజారోగ్య కార్యక్రమాలపై శిక్షణశిక్షణలో భాగంగా నేషనల్ ఆయుష్ మిషన్ అమలు మార్గదర్శకాలు, అసాంక్రమిక వ్యాధుల (ఎన్‌సీడీ – ఔఅఅ) స్క్రీనింగ్, ఆయుష్ హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఏహెచ్ఎంఐఎస్ – ంఊఓమో) ద్వారా నివేదికల నమోదు, ప్రజారోగ్య కార్యక్రమాల అమలు తదితర అంశాలపై అధికారులు, నిపుణులు నూతన వైద్యులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం మెడికల్ క్యాంప్ కిట్లను పంపిణీ చేశారు. మూడో రోజు శనివారం బడ్జెట్ కేటాయింపులు, ఆర్థిక నిర్వహణ, నేషనల్ ఆయుష్ మిషన్ పోర్టల్ నిర్వహణ, జిల్లా ఆయుష్ సొసైటీల సమన్వయంపై ప్రత్యేక సదస్సు నిర్వహించి శిక్షణ కార్యక్రమాన్ని ముగించనున్నారు.

# పశ్చిమ బెంగాల్ తీరప్రాంతాలలో అల్పపీడనం

**అమరావతి,**

ఉపరితల ఆవర్తన ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతం, అనుకుని ఉన్న పశ్చిమ బెంగాల్ తీరప్రాంతాలలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. దీని ప్రభావంతో రానున్న రెండురోజులు రాష్ట్రంలో మేఘావృతమైన వాతావరణంతోపాటు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఉరుములు, మెరుపులతో వర్షం పడే సమయంలో చెట్లు, పోల్స్ , హోర్డింగ్స్ వద్ద నిలబడరాదని సూచించారు.శనివారం శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో ఒకటి, రెండు చోట్ల భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి గంటకు 40-50 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, పోలవరం, విశాఖ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఎ మార్కాపురం, రాయలసీమ జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# జీఐ ట్యాగ్‌తో కుప్పడం పట్టుకు మరింత విశిష్టత

### ఉచిత విద్యుత్తు, రూ.25 వేల ఆర్థిక సాయంతో ఊరట

### సీఎం చంద్రబాబుతో ముఖాముఖిలో చేనేత కుటుంబాలు

**చీరాల,**

వన్ డిస్ట్రిక్ట్?వన్ ప్రొడక్ట్ ద్వారా కుప్పడం పట్టు చీరలకు మరింత విశిష్టమైన గుర్తింపు లభించిందని, జీఐ ట్యాగ్‌తో అమ్మకాలు 30 శాతం మేర పెరిగాయని చేనేత కుటుంబాలు సీఎం చంద్రబాబుతో అన్నారు. గత ఏడాది చీరాలలో తయారైన కుప్పడం పట్టు తోపాటు అత్యుత్తమ వృత్తి నైపుణ్యానికి కేంద్ర ప్రభుత్వ అవార్డు దక్కడం గర్వకారణమన్నారు. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతన్న సేవలో పథకాన్ని చీరాల నియోజకవర్గం కొత్తపేటలో ప్రారంభించారు. కొత్తపేట గ్రామంలోని ఓ చేనేత మగ్గం యూనిట్ ను ముఖ్యమంత్రి సందర్శించారు. చేనేత మగ్గం వద్దకు వచ్చిన ముఖ్యమంత్రికి చేనేత యూనిట్ యజమాని బండారు బాలసుబ్రహ్మణ్యం స్వాగతం పలికారు. అనంతరం చేనేత కార్మికులతో సీఎం మాట్లాడారు. కుప్పడం పట్టు చీరల ప్రత్యేకత, సంప్రదాయ నేత వృత్తి నైపుణ్యం, మార్కెట్ పరిస్థితులపై వారితో చర్చించారు. ప్రభుత్వ సాయం మాకు కొండంత అండ : చేనేత కార్మికులుచేనేతల జీవనోపాధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై చేనేత వర్క్‌షాప్‌లోని కార్మికులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. వర్క్‌షాప్ ఏర్పాటుకు దారితీసిన ఆలోచన, యూనిట్ స్థాపన, ఎదురైన సవాళ్లు, వాటిని అధిగమించి తీర్చిదిద్దిన తీరు, యూనిట్ ను సమర్థంగా నడిపిస్తున్న అంశాన్ని వారు సీఎంకు వివరించారు. ముందుగా కంచి బోర్డర్ చీరల తయారీదారు బత్తా ధనుంజయరావుతో ముఖ్యమంత్రి మాట్లాడారు. కుటుంబ పరిస్థితులు, చేనేత వృత్తి, ఉత్పత్తి వ్యయం, ఆదాయం, మార్కెటింగ్, విక్రయాల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఎంతో ఉపయోగపడుతోందని, రూ.25 వేల ఆర్థిక సాయం తమకు ప్రోత్సాహంగా ఉంటుందని వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి బండారు బాలసుబ్రహ్మణ్యంతో కలిసి వర్క్‌షాప్ లోని తొలి అంతస్తును పరిశీలించారు. భవనాన్ని విస్తరించి మరిన్ని మగ్గాలు ఏర్పాటు చేసి మరింత మంది చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలన్న ప్రణాళికలను ఆయన సీఎంకు వివరించారు. కోవిడ్ కారణంగా నిలిచిపోయిన విస్తరణ పనులను తిరిగి ప్రారంభించ నున్నట్లు తెలిపారు. అనంతరం వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న ఇతర చేనేత కార్మికులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. బొడ్డు అరుణ అనే మహిళ మగ్గం పై చీర నేస్తున్న తీరును సీఎం ఆసక్తిగా పరిశీలించారు. ప్రభుత్వం అందించిన రూ.25 వేల ఆర్థిక సాయం తమ బ్యాంకు ఖాతాల్లో జమ అయినట్లు మొబైల్ ఫోన్లలో వచ్చిన సంక్షిప్త సందేశాన్ని కార్మికులు ముఖ్యమంత్రికి చూపించారు. ప్రభుత్వ సహకారంతో తమ జీవనోపాధికి భరోసా లభించిందని చేనేతలు సంతోషం వ్యక్తం చేశారు.

# వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిపై మంత్రి నిమ్మల సమీక్ష

**విజయవాడ,**

ఈఎన్సీ నరసింహమూర్తి, ప్రాజెక్ట్ సిఈ, ఎస్ఈ, ఈఈలు,ఏజెన్సీల ప్రతినిధులతో మంత్రి నిమ్మల రామానాయుడు వెలిగొండ ప్రాజెక్టు పనులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్లమల సాగర్ రిజర్వాయర్ కు కృష్ణా జలాల తరలింపుకు తీసుకోవలసిన చర్యలపై సమీక్ష. చేసారు. ఈనెల మూడో వారంలో నల్లమల సాగర్ కు నీళ్ళు తరలించేందుకు సిద్ధంగా, చెక్ మెమో ఇవ్వాలని అధికారులను ఆదేశించిన మంత్రి నిమ్మల కొల్లం వాగు నుండి టన్నెల్స్ ద్వారా, కృష్ణా జలాలు తరలించేందుకు అప్రోచ్ ఛానెల్ క్లియర్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. రెండు టన్నెల్స్ లో మిగిలిన 286 మీ లైనింగ్ పనులు మరో 10 రోజుల్లో పూర్తి కానున్నట్లు వెల్లడించారు. కాగా టన్నెల్–2లో చిక్కుకున్న టిబిఎం మెషిన్ తొలగింపు సైతం మరో వారంలో పూర్తికానుంది.1900 మెట్రిక్ టన్నుల టిబిఎం మెషిన్ నుండి, నేటికి 1300 మెట్రిక్ టన్నులు, టన్నెల్ నుండి వెలికి తీశారు.మిగిలిన 600 మెట్రిక్ టన్నులను 10 రోజుల్లో పూర్తిగా వెలికితీయనున్నారు. గత 5ఏళ్ళ వైసిపి పాలనలో టిబిఎం తొలగించలేక చేతులెత్తేసి, చుక్కనీరు కూడా ఇవ్వకుండా జాతికి అంకితం అనే డ్రామా ఆడారని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. .నిర్వాసితులకు 900 కోట్లకు పైగా ఆర్అండ్ఆర్ పరిహారం ఇవ్వాల్సి ఉండగా, ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా గత ప్రభుత్వం మోసం చేశారని, తమ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు లో మొత్తం 7321 నిర్వాసిత కటుంబాలకు గానూ, 2560 కుటుంబాలకు 318 కోట్లు చెల్లించగా, ఈవారంలో 2863 కుటుంబాలకు 353 కోట్లు చెల్లించాలని చంద్రబాబు ఆదేశించినట్లు తెలిపారు. మిగిలిన 1898 నిర్వాసిత కుటుంబాలకు, ఈనెలాఖరులోపుగా 210 కోట్లు చెల్లించనున్నట్లు చెప్పారు.

PRGI NO: TGTEL/25/A5314

అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాజేశ్

# సంపాదకీయం...

## లోతైన సంక్షోభంలో విద్యా వ్యవస్థ!

ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ప్రజాభిప్రాయానికి స్పందించాల్సిన బాధ్యత కలిగి ఉంటాయి. బాధ్యత అనేది రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. అయితే అది కేవలం మంత్రి రాజీనామాతో ముగియకూడదు. పరీక్షల నిర్వహణ సంస్థలు, నియామక సంస్థలు, పోలీసు దర్యాప్తు యంత్రాంగం, సైబర్ భద్రతా వ్యవస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, పోటీ పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన అన్ని పరిపాలనా సంస్థలకు కూడా సమానంగా వర్తించాలి. సంస్థాగత బాధ్యత లేకుండా రాజకీయ బాధ్యత ప్రతీకాత్మకంగానే మిగిలిపోతుంది. విద్యార్థులపై జరిగిన పోలీసు చర్య ప్రజాస్వామ్య పాలనలో మరో కీలక కోణాన్ని గుర్తుచేస్తుంది. శాంతియుత నిరసన వ్యక్తం చేయడం ప్రతి పౌరుని రాజ్యాంగబద్ధ హక్కు. అదే సమయంలో చట్టం, శాంతి భద్రతలను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాను కేవలం ఒక వ్యక్తి రాజకీయ పరాజయంగా మాత్రమే చూడకూడదు. అది భారత విద్యా వ్యవస్థలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోతున్న లోతైన సంస్థాగత సంక్షోభానికి ప్రతీకగా భావించాలి. ఈ రాజీనామా ప్రజా ఒత్తిడితో జరిగిందా, రాజకీయ వ్యూహంలో భాగమా అన్నది పక్కన పెడితే, విద్యార్థులు లేవనెత్తిన ప్రధాన ప్రశ్నలకు ఇంకా సమాధానాలు లభించలేదు. భారతదేశం తన పరీక్షా వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని తిరిగి నెలకొల్పగలదా? బాధ్యత అనేది కేవలం రాజకీయ త్యాగాలకు మాత్రమే పరిమితమవుతుందా? మౌనంగా ఉండేందుకు నిరాకరిస్తున్న యువత ఆకాంక్షలకు పాలన అనుగుణంగా మారగలదా? విద్యార్థుల ఉద్యమం ఒక చారిత్రక విజయాన్ని సాధించింది. మంత్రి రాజీనామా ప్రజాస్వామ్య పోరాటానికి నైతిక విజయమే అయినప్పటికీ, ఒక వ్యక్తిని మార్చడం ద్వారా వ్యవస్థాగత లోపాలు తొలగిపోతాయని భావించడం సరళీకరణ అవుతుంది. ప్రశ్నాపత్రాల లీకులు, పరీక్షలలో అక్రమాలు, పరిపాలనా పారదర్శకత లోపం, విద్యాసంస్థలపై తగ్గుతున్న విశ్వాసం వంటి సమస్యలు దశాబ్దాలుగా పేరుకుపోయిన నిర్మాణాత్మక వైఫల్యాలు. ఒక రాజీనామాతో అవి అంతరించిపోవు. అత్యంత విశేషమైన అంశం జనరేషన్ –జెడ్ ఒక స్వతంత్ర రాజకీయ శక్తిగా అవతరించడం. గతంలో విద్యార్థి ఉద్యమాలు రాజకీయ పార్టీల ఆధిపత్యంలో నడిచినప్పటికీ, ఈ ఉద్యమం డిజిటల్ సమీకరణ, వికేంద్రీకృత నాయకత్వం, సమస్యల ఆధారిత రాజకీయాల చుట్టూ రూపుదిద్దుకుంది. నేటి యువతకు సిద్ధాంత నినాదాల కంటే విద్యా న్యాయం, ఉపాధి అవకాశాలు, పారదర్శక పరిపాలన వంటి అంశాలే ముఖ్యంగా మారాయి. ఇది భారత ప్రజాస్వామ్యంలో భాగస్వామ్య స్వరూపం మారుతున్నదనడానికి నిదర్శనం. ఈ నిరసనలు పరీక్షా సంస్కరణలకే పరిమితం కాకుండా, యువతలో పెరుగుతున్న అసంతృప్తికి ప్రతీకగా మారాయి. నిరుద్యోగం, ఉద్యోగ అవకాశాలపై అనిశ్చితి, వరుసగా జరుగుతున్న పరీక్షా అవకతవకలు, ప్రభుత్వ సంస్థలపై తగ్గుతున్న నమ్మకం – ఇవన్నీ కలిసి యువతలో తీవ్ర నిరాశను కలిగించాయి. అందువల్ల ఈ ఉద్యమం ఒక పరీక్ష గురించి మాత్రమే కాకుండా, ఒక తరం భవిష్యత్తు గురించి సాగిన పోరాటంగా మారింది. ఈ పరిణామం రాజకీయ బాధ్యత గురించి కూడా ఒక ముఖ్యమైన ప్రశ్నను లేవనెత్తింది. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ప్రజాభిప్రాయానికి స్పందించాల్సిన బాధ్యత కలిగి ఉంటాయి. బాధ్యత అనేది రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. అయితే అది కేవలం మంత్రి రాజీనామాతో ముగియకూడదు. పరీక్షల నిర్వహణ సంస్థలు, నియామక సంస్థలు, పోలీసు దర్యాప్తు యంత్రాంగం, సైబర్ భద్రతా వ్యవస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, పోటీ పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన అన్ని పరిపాలనా సంస్థలకు కూడా సమానంగా వర్తించాలి.

# వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు ప్రణాళిక అమలు చేయాలి.---- జిల్లా కలెక్టర్ అంకిత్

వరి సాగును తగ్గించి తక్కువ నీటి వినియోగించే ప్రత్యామ్నాయ పంటల సాగు విస్తీర్ణం పెంచాలని, తాగునీటికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. చెరువులు, ప్రాజెక్టుల నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. వరి సాగును తగ్గించి తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా రైతులను ప్రోత్సహించాలని, తాగునీటి అవసరాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతుల ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన నిర్వహించిన నీటిపారుదల సలహా సంసిద్ధత సమావేశంలో జిల్లాలోని నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, చెరువులు, మధ్యతరహా ప్రాజెక్టుల నీటి నిల్వలు, వర్షపాతం పరిస్థితి, పంటల సాగు విస్తీర్ణం, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. తాగునీటి అవసరాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షించాలని, రాబోయే రోజుల్లో నీటి అవసరాలను ముందుగానే అంచనా వేసి అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. తాగునీటి అవసరాలకు భంగం కలగకుండా సాగునీటి వినియోగంలో శాఖల మధ్య సమన్వయం పాటించాలని స్పష్టం చేశారు.

వర్షా బావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వరి సాగును తగ్గించి తక్కువ నీటి వినియోగం అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ఆయిల్‌పామ్, కూరగాయలు, పెసర, మినుము, కంది వంటి పంటలను ప్రాంతానుసారం సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగు, తక్కువ నీటి వినియోగం, పంటల వైవిధ్యీకరణ, వర్షాభావ పరిస్థితుల్లో పంటలను కాపాడుకునే విధానాలపై వ్యవసాయ శాఖ అధికారులు రైతుల ఇంటింటికీ వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామంలోని ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రాధాన్యతను వివరించి, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా రైతులకు సాంకేతిక సూచనలు అందించాలని తెలిపారు. చెరువులు,బోర్‌వెల్స్‌పై అధికంగా ఆధారపడి వరి సాగు చేయడాన్ని నిరుత్సాహపరుస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. రైజ్డ్ బెడ్ విధానం, నీటి సంరక్షణ, వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, నేలలో తేమను సంరక్షించే పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. చెరువులు, ప్రాజెక్టుల నీటి నిల్వలు, వర్షపాతం, తాగునీటి లభ్యత, పంటల సాగు పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. తాగునీటికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, నీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, ప్రత్యామ్నాయ పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచి పంట నష్టాల ప్రమాదాన్ని తగ్గించాలని కలెక్టర్ సూచించారు. తాగునీటి అవసరాలకు ప్రథమ ప్రాధాన్యత, సాగునీటి వినియోగంలో సమర్థత, పంటల వైవిధ్యీకరణతో రైతుల ఆదాయ పరిరక్షణ లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశం లో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఇరిగేషన్ ఎస్సీ శ్రీనివాసరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, సిపిఓ సునీత, మిషన్ భగీరథ ఈఈ లు నలిని, తిరుమలేష్, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in


తెలుగు దినపత్రిక

# ఆట



## ఆసియాలో బెస్ట్ టెస్ట్ కెప్టెన్ కోహ్లీ..

క్రికెట్‌లో టెస్టు ఫార్మాట్‌కు ఎంతో ప్రత్యేకత ఉంది. వన్డే, టీ20లతో పోలిస్తే టెస్టుల్లో మ్యాచులు గెలవడం భిన్నం. ఆట సాగే ఐదు రోజులు ఆధిపత్యం చలాయించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఒక్కోసారి ఒక సెషన్ ఆట గమనాన్నే మార్చేస్తుంది. అయితే కొందరు సారథులు మాత్రం.. జట్టుకు వరుసగా విజయాలు అందిస్తూ రికార్డులు క్రియేట్ చేశారు. వెస్టిండీస్‌తో రెండో టెస్టులో గెలవడం ద్వారా పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్.. తన జట్టును 8 వరుస ఓటముల తర్వాత విదేశీ గడ్డపై టెస్టు మ్యాచులో గెలిపించాడు. ఈ జాబితాను పరిశీలిస్తే, భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. విరాట్ కోహ్లీ నేతృత్వంలో టీమిండియా ఏకంగా 40 టెస్టు మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. దీంతో రన్ మెషిన్.. ఆసియాలోనే అత్యంత విజవంతమైన సారథిగా నిలిచాడు. ఈ లిస్ట్‌లో భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 27 విజయాలతో రెండో స్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ మిస్బా-ఉల్-హక్ 26 విజయాలతో మూడో స్థానంలో నిలవగా, టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ 21 విజయాలతో నాలుగో స్థానాన్ని దక్కించుకున్నాడు. ఆ తర్వాత శ్రీలంక దిగ్గజాలు సనత్ జయసూర్య (18), మహేల జయవర్ధనే (18) సంయుక్తంగా తదుపరి స్థానాల్లో ఉన్నారు.ఇక టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సారథ్యంలో భారత్.. 12 టెస్టు మ్యాచులలో విజయం సాధించింది.




## వన్డే వరల్డ్ కప్ రేసులో భువీ, షమీ

టీమిండియా సీనియర్ పేసర్లు భువనేశ్వర్ కుమార్ , మహమ్మద్ షమీలు 2027 వన్డే ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకుంటారా అనే విషయంపై జోరుగా చర్చ జరుగుతోంది. కొందరు వారికి ఆ సామర్థ్యం ఉందని పేర్కొంటున్నారు. మరికొందరేమో అది సాధ్యం కాదని పేర్కొంటున్నారు. తాజాగా ఇదే విషయంపై టీమిండియా మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా మాట్లాడాడు. వన్డే ప్రపంచకప్ ప్రణాళికల్లో భాగం కావాలంటే వీరిద్దరూ రంజీ ట్రోఫీ వంటి సుదీర్ఘ ఫార్మాట్లు ఆడటం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్‌లో ఆర్సీబీ విజయాలో భువీ కీలక పాత్ర పోషించినప్పటికీ, కేవలం టీ20లలో 4 ఓవర్లు బౌలింగ్ చేయడం ద్వారా వన్డే ప్రపంచకప్‌కు సిద్ధం కావడం సాధ్యపడదన్నాడు. భువనేశ్వర్ జనవరి 2024 నుంచి ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు, అలాగే డిసెంబర్ 2023 నుంచి లిస్ట్-ఎ మ్యాచ్‌లు ఆడలేదని చోప్రా గుర్తు చేశాడు. వన్డే క్రికెట్‌లో మ్యాచ్‌కు 10 ఓవర్లు బౌలింగ్ చేయడంతో పాటు 50 ఓవర్ల పాటు ఫీల్డింగ్ చేయాల్సి ఉంటుందని చెప్పాడు. అందుకు తగిన ఫిట్‌నెస్ సాధించాలంటే రంజీ మ్యాచ్‌లు ఆడటం తప్పనిసరి అని విశ్లేషించాడు. బీసీసీఐ సెలెక్టర్లు భువీని వరల్డ్ కప్ రేసులో ఉంచాలనుకుంటే, ఇప్పటి నుంచే అతడిని జట్టులోకి తీసుకుని వరుస సిరీస్‌లలో అవకాశం ఇవ్వాలని సూచించాడు. మరోవైపు, మహమ్మద్ షమీ పరిస్థితి భువీ కంటే కాస్త మెరుగ్గా ఉందని చోప్రా పేర్కొన్నాడు. షమీ ఇటీవలే రంజీ ట్రోఫీలో పాల్గొని 37 వికెట్లు పడగొట్టాడని, త్వరలో దులీప్ ట్రోఫీలో కూడా ఆడనున్నందున అతనికి ఫిట్‌నెస్ పరంగా మెరుగైన అవకాశం ఉందని చెప్పాడ. అయినప్పటికీ, ఐపీఎల్‌లో వ్యక్తిగత ప్రదర్శనల విషయానికి వస్తే షమీ కంటే భువనేశ్వర్ కుమారే కొంత ముందంజలో ఉన్నాడని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. రాబోయే వెస్టిండీస్ వన్డే సిరీస్ ద్వారా టీమిండియా మేనేజ్‌మెంట్ ఆలోచనలపై స్పష్టత వస్తుందని ఆకాశ్ చోప్రా అన్నాడు. సెలెక్టర్లు ఈ ఇద్దరిలో ఒకరిని మాత్రమే ఎంపిక చేసే అవకాశం ఉందని, అసలు ఇద్దరినీ తీసుకోకపోతే వారి కెరీర్ ముగిసినట్లేనని వివరించాడు. కాగా, భువనేశ్వర్ కుమార్ భారత్ తరఫున చివరిగా జనవరి 2022లో వన్డే ఆడగా, షమీ చివరిసారిగా గతేడాది జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో కనిపించాడు.




Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.

# బొమ్మెన గ్రామానికి తక్షణమే రోడ్డు సౌకర్యం కల్పించాలి

## సాగు భూములపై అటవీశాఖ వేధింపులు మానాలి

## తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్



**వేమనపల్లి (అర్జున్ సమాచారం) ఆగస్టు 08:**

మండల పరిధిలోని బొమ్మెన గ్రామానికి వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించాలని, ఆదివాసీల సాగు భూములపై అటవీ శాఖ అధికారుల వేధింపులను తక్షణమే నిలిపివేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు మడే మదునయ్య డిమాండ్ చేశారు. శనివారం బొమ్మెన గ్రామంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఆయన సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మదునయ్య మాట్లాడుతూ... దశాబ్దాలుగా ఇక్కడే నివాసముంటున్న ఆదివాసీలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు పూరిగా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు గడుస్తున్నా ఆదివాసీ గ్రామాలకు ఇంకా స్వేచ్ఛ, అభివృద్ధి కరువయ్యాయని అన్నారు. గ్రామానికి సరైన రహదారి లేక అత్యవసర అనారోగ్య పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లలేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నరకయాతన అనుభవిస్తున్నామని వాపోయారు. కేవలం ఎన్నికల సమయంలోనే తమను ఓటు బ్యాంకుగా వాడుకుని, ఆ తర్వాత పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తమ తరతరాల సాగు భూములపై అటవీశాఖ అధికారులు రోజురోజుకూ ఆంక్షలు పెంచుతూ వేధిస్తున్నారని, ఎంతమంది అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అటవీశాఖ అనుమతులతో బొమ్మెన గ్రామానికి బిటి రోడ్డు నిర్మించాలని, విద్య, వైద్య వసతులు కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ స్ఫూర్తితో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సిడం పోచన్న, బట్టు పుల్లయ్య, లగ్గామ గట్టయ్య, పార్వతి, కొండయ్య, లచ్చన్న, ఓల తిరుపతి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేయూత సామాజిక భద్రత పింఛన్ల కొరకు దరఖాస్తుల స్వీకరణ.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**చెన్నూరు నియోజకవర్గం ప్రతినిధి అర్జున సమాచారం**



మంచిర్యాల జిల్లాలోని చేయూత సామాజిక భద్రత పింఛన్ల కొరకు అర్హులైన అభ్యర్థులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం మున్సిపల్ కార్యాలయం లలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, సికిల్ సెల్, తలసేమియా, హేమోఫోలియా, బీడీ కార్మికులు, బీడీ టెకెదర్లు, బోదకాలు, డయాలసిస్, చేనేత కార్మికులు పింఛన్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు ఖాతా పుస్తకం, కుల ధ్రువీకరణ పత్రం, యు డి ఐ డి సదరం ధ్రువీకరణ పత్రం జత చేయాలని, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# జగిత్యాల: విద్యాంగుల కోసం అందచేసిన శిబిరాలు



**జగిత్యాల ప్రతినిధి :: అర్జున్ సమాచారం ఆగస్టు 8::**

జగిత్యాల జిల్లా లోని దివ్యాంగుల కోసం ఞూ×వీజూ సహకారంతో దివ్యాంగులకు అవసరమైన సహాయక ఉపకరణాలు గుర్తింపు, అందచేసే కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. జగిత్యాల నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులకు ఈ నెల 12వ తేదీ గార్డెన్‌లో, కోరుట్ల నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులకు ఈనెల 13న సిఎంపి గార్డెన్‌లో శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## : గ్రామాల అభివృద్ధికి కేంద్ర నిధులు కేటాయించాలి..!

**జగిత్యాల ప్రతినిధి :: అర్జున్ సమాచారం ఆగస్టు 8::**

జగిత్యాల నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ లోక శ్రీనివాస్‌ను నియోజకవర్గానికి చెందిన 16 మంది సర్పంచులు శనివారం కలిసి గ్రామాల అభివృద్ధికి వీ+చీ=జు+టూ నిధులు కేటాయించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలను ఎంపీ, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని బీజేపీ ఇన్‌చార్జ్ హామీ ఇచ్చారు.



# కోర్టు ఉత్తర్వులను కలెక్టర్ కు అందించిన భూ నిర్వాసిత రైతులు

## నష్టపరిహారం గురించి రైతులతో చర్చించాలని వినతి

**అర్జున్ సమాచారం/ ఆగస్టు 8 ముత్తారం. ప్రతినిధి**

వ్యవసాయమే జీవనాధారంగా భూమిని సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న రైతులను సంప్రదించకుండా ఏకపక్షంగా భూములను స్వాధీనం చేసుకోవడాన్ని నిరాశిస్తూ నిర్వాసిత రైతులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా రైతుల పక్షాన వచ్చిన హైకోర్టు ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు దర్యాపూర్ నిర్వసిత రైతులు అందజేశారు ఈ సందర్భంగా భూ నిర్వాసిత రైతులు మాట్లాడుతూ, ముత్తారం మండలం లోని దర్యాపూర్ గ్రామ శివారులో వ్యవసాయ భూములలో గోదాముల నిర్మాణం కోసం ప్రజాప్రయోజనం పేరుతో, చట్టబద్ధమైన విధానాన్ని అనుసరించకుండా, ఎలాంటి నోటీసులు , ఉత్తర్వులు జారీ చేయకుండా పనులు చేస్తామని అధికారులు భారీ యంత్రాలతో రావడంతో రైతులు పనులను అడ్డుకున్నారు అధికారులు భూసేకరణ చేసే ముందు సంబంధిత నిర్వాసిత రైతులతో నష్టపరిహారం చెల్లింపు విషయంలో చర్చించి రైతుల ఆమోదంతో పనులు చేపట్టాలని పలుమార్లు రైతులు అధికారులకు విన్నవించుకున్న ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు చట్టబద్ధమైన విధానాన్ని అనుసరించకుండా ఆ



భూములలో జోక్యం చేసుకోవడానికి వ్యతిరేకిస్తూ మొత్తం 23 మంది పిటిషనర్లు ధర్యాపూర్ కేశన్‌పల్లి గ్రామాల నిర్వహిత రైతులు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్లు 1 నుండి 17 వరకు తమ పేర్లు రెవెన్యూ రికార్డుల్లో నమోదై, ఈ-పట్టాదార్ పాస్‌బుక్లు మరియు టైటిల్ డీడ్లు పొందారని తెలిపారు. పిటిషనర్లు 18 నుండి 23 వరకు ఇంకా పాస్‌బుక్లు పొందకపోయినా ఆయా భూములలో స్వాధీనంలో ఉండి సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని అన్నారు ప్రభుత్వ అధికారులు నిర్వాసిత రైతులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, చట్ట ప్రక్రియను అనుసరించకుండా భూముల్లోకి ప్రవేశించి వారిని బలవంతంగా ఖాళీ చేయించేందుకు ప్రయత్నించారని తెలిపారు. నిర్వసిత రైతులు పలు మార్లు వినతిపత్రాలు సమర్పించినా చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ తరపు ప్రభుత్వ సహాయ న్యాయవాది, భూములు ప్రజాప్రయోజనం కోసం అవసరమైతే, ప్రతివాదులు తప్పనిసరిగా చట్టబద్ధమైన విధానాన్ని అనుసరించిన తరువాతే చర్యలు తీసుకుంటారని కోర్టుకు తెలిపారని స్థానిక అధికారులు మాత్రం హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ నిర్వసిత రైతులను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని తమ ఆవేదనను వ్యక్తం చేశారు హైకోర్టు ఉత్తర్వుల మేరకు నిర్వసిత రైతులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఇచ్చిన వినతి పత్రంలో కోరినట్లు రైతులు తెలిపారు ఈ కార్యక్రమంలో జంగస్వామి నిర్వాసిత రైతులు పాల్గొన్నారు

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేటు పెట్టుబడిదారులకు మతోన్మాదాలకు వ్యతిరేకంగా..... - ఆగస్టు 10 జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..... మెదక్ జిల్లా సిఐటీయూ జిల్లా కోశాధికారి కే నర్సమ్మ....

సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆటో ప్రచార యాత్ర సందర్భంగా కూల్చారం మండల కేంద్రం లో మాట్లాడుతూ సిఐటియూ జిల్లా కోశాదీకారి కడారి నర్సమ్మ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక చట్టాలని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేసింది. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం దానివల్ల కార్మికులకు పనిగంటలు పెరిగి సంఘం పెట్టుకునే హక్కులు కోల్పోతూ పని భారం పెరుగుతూ వారి హక్కులన్నీ అరించే విధంగా దుర్మార్గంగా ఉన్నటువంటి ఈ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి. పెరిగిన ధరలు కనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి. 2025 విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలి. విత్తన చట్టం రద్దు చేయాలి. ఈ చట్టాల వల్ల ప్రజలకు ఉచిత విద్యుత్తు దూరమవుతుందని అన్నారు. ప్రజలకు ఆహార వస్తువులు విపరీతమైన రేట్లు పెరుగుతూ



ప్రజలందరికీ అధిక భారం పడుతుందని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించాలి, రోజువారి వేతనం 600ఇవ్వాలి. కేంద్రంలో యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో ఉన్నప్పుడు వామపక్షాల పోరాట ఫలితంగా"మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం"అమలు చేయబడ్డది. పోరాడి సాధించుకున్న వందరోజుల పనిని ఈరోజు కేంద్రంలో ఉన్న యూనియన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించి దీని స్థానంలో"వికసిత్ భారత్ గ్రామ్, జీ"(వి బి జి,రామ్ జీ) మార్పు చేయడమే కాక, రాష్ట్రాల వాటా 10, శాతం నుండి,40 శాతం నిధులను భరించాలని రాష్ట్రాల మీద భారం రుద్దాలని, కేంద్ర ప్రభుత్వం ఇదే అదునుగా భావించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ 100 రోజుల పనిని ఎత్తివేయాలని కుట్రలు చేస్తుంది. ఈ కుట్రలు తిప్పి కొట్టడానికి వ ఈ నెల ఆగస్టు 10, తేదీన సోమవారం రోజున జైల్ భరో కార్యక్రమానికి అన్ని రంగాల కార్మికులు హాజరై విజయవంతం చేయాలని మూడు సంఘాల తరపున పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి మల్లేశం,ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి శేఖర్ ,ప్రసాద్ పాల్గొన్నారు.

# తల్లి పాలతో శిశువుకు సంపూర్ణ ఆరోగ్య రక్షణ

## సిద్ధన్నపేటలో తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ.. సదస్సు

శిశువుల సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో కీలకమని సిద్ధన్నపేట సర్పంచి సంగు పురేందర్ అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో శుక్రవారం తల్లి పాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. గర్భిణులు, బాలింతలు, గ్రామ మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుకు అందించాల్సిన పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ అంశాలపై వివరించారు. బిడ్డ ఆరోగ్యవంతంగా ఎదగడానికి తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని, కుటుంబ సభ్యులు కూడా బాలింతలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. సమాజం భాగస్వామ్యంతోనే చైతన్యంశిశువుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాల ప్రాధాన్యతపై ప్రతి కుటుంబంలో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించి, శాస్త్రీయమైన ఆరోగ్య సమాచారాన్ని ప్రజలకు చేర వేయడంలో ఆరోగ్య, అంగన్వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని తెలిపారు. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు అందించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని



పేర్కొన్నారు. తల్లిపాలు శిశువుకు మొదటి టీకా నవజాత శిశువుకు తల్లిపాలే అత్యుత్తమ ఆహారమని బహుళ ప్రయోజన ఆరోగ్యసహాయకులు(ఎంపీహెచ్ఏ) సరస్వతి చెప్పారు. శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాలు తల్లి పాలలో సమృద్ధిగా ఉంటాయని వివరించారు. ముఖ్యంగా బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు (కొలస్ట్రం) శిశువుకు ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. వాటిని తప్పనిసరిగా అందించాలని చెప్పారు. తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా వంటివని తెలిపారు. తల్లిపాలు శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని పెంచడంతో పాటు, వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తాయని పంచాయతీ కార్యదర్శి అనితా రెడ్డి తెలిపారు. తల్లిపాలు అందించడం వల్ల తల్లీ బిడ్డల మధ్య అనుబంధం మరింత బలపడుతుందని అన్నారు. తల్లికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. ర్యాలీతో అవగాహనతల్లి పాల ప్రాధాన్యతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. “తల్లిపాలే బిడ్డకు తొలి ఆహారం”, “తల్లిపాలతో ఆరోగ్యవంతమైన బాల్యం” వంటి సందేశాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సంగు పురేందర్, ఉప సర్పంచి చిలుకల తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనితా రెడ్డి, వార్డు సభ్యులు రాజు, డాకూరి రాజిరెడ్డి, ఏఎన్ఎం సరస్వతి, అంగన్వాడీ కార్యకర్తలు కత్తుల భవాని, కాచగోని లావణ్య పాల్గొన్నారు. గ్రామస్థులు ఉడుతల దుర్గయ్య, తదితరులు కార్యక్రమంలో పాల్గొని తల్లి పాల ప్రాముఖ్యతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

**ఆరోగ్యవంతమైన తరానికి బలమైన పునాది**

బిడ్డ జీవితంలో తొలి దశ అత్యంత కీలకమైనదని, ఈ దశలో సరైన పోషకాహారం, తల్లిపాలు, ఆరోగ్య సంరక్షణ అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించవచ్చని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. తల్లి పాలపై అవగాహనను కేవలం ఒకరోజు కార్యక్రమానికే పరిమితం చేయకుండా ప్రతి గ్రామంలో నిరంతరం కొనసాగించాలని కోరారు.

# జీఆర్ఎంబీ ఎజెండా నుంచి ఏడు ప్రాజెక్టుల రద్దు అంశాన్ని తొలగించకుండా పాల్గొంటే తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టడమే తెలంగాణ ప్రభుత్వం జీఆర్ఎంబీ సమావేశాన్ని బహిష్కరించాలి పోచబోయిన శ్రీహరి యాదవ్

ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కొండం రవీందర్ రెడ్డి, మేడికాయల వెంకటేశం, కీసర పాపయ్య లతో కలసి మాట్లాడుతూ తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశం ఎజెండాలో ఏడు ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతుల రద్దు అంశాలను చేర్చడంపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించాలని పోచబోయిన శ్రీహరి యాదవ్ డిమాండ్ చేశారు. గోదావరి నదీ చరిత్రలో ఇప్పటివరకు లేని విధంగా కొన్ని ప్రాజెక్టులకు సంబంధించిన ఇప్పటికే పొందిన అనుమతుల అంశాలను జీఆర్ఎంబీ సమావేశం ఎజెండాలో చేర్చడం ఆందోళనకరమని ఆశ్చర్యకరమని ఆయన అన్నారు. ఇది తెలంగాణ హక్కులను కాలరాయడమే నోటి కాడి బుక్కను ఎగ్గొట్టడమే నన్నారు. తెలంగాణ రాష్ట్ర వాటా 968 టీఎంసీ ఈ అనుమతులు కేవలం నుంచి 500 టీఎంసీ లే నీటి వినియోగానికి సంబంధించిన ప్రాజెక్టులకు కూడా పూర్తిస్థాయి అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ, తెలంగాణకు సంబంధించిన పలు ప్రాజెక్టుల విషయంలో స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇప్పటికే తెలంగాణకు ఉపయోగపడే ఏడు ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలు జీఆర్ఎంబీ ఎజెండాలోకి రావడంపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు మౌనం వహిస్తోందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ప్రధాన ట్యాగ్ లైన్ నీళ్లు. సాగునీటి తాగునీటి అంశాల్లో ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని కోరారు. ఎత్తిపోతల పథకాలే తెలంగాణకు జీవనాడితెలంగాణలోని సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల ద్వారానే రాష్ట్రానికి నీటి భద్రత సాధ్యమవుతుందని శ్రీహరి యాదవ్ అన్నారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే ఇతర రాజకీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణ హక్కులు, నీటి వాటా విషయంలో ఎలాంటి రాజీకి తావివ్వకూడదన్నారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరయ్యే ముందు స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి జీఆర్ఎంబీ సమావేశం ఎజెండాలో ఉన్న తెలంగాణకు సంబంధించిన ఏడు ప్రాజెక్టుల రద్దు అంశాలను తొలగించిన తర్వాతనే తెలంగాణ ప్రభుత్వం సమావేశానికి హాజరు కావాలని పోచబోయిన శ్రీహరి యాదవ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న అంశాలను ఎజెండాలో ఉంచి సమావేశానికి హాజరు కావడం సరికాదు. ముందుగా ఏడు ప్రాజెక్టుల రద్దుకు సంబంధించిన అంశాలను ఎజెండా నుంచి తొలగించాలి. లేకపోతే జీఆర్ఎంబీ సమావేశాన్ని తెలంగాణ ప్రభుత్వం బహిష్కరించాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పోచబోయిన శ్రీహరి యాదవ్ తో పాటు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కొండం రవీందర్ రెడ్డి,మేడికాయల వెంకటేశం, కీసర పాపయ్య, రేగుల దేవయ్య, సతీష్ రామచ రమేష్ బెజ్జంకి బిక్షపతి మల్లేశం తదితరులు ఉన్నారు.

## మంథని పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ వార్షిక తనిఖీ

### పెండింగ్ కేసుల పరిష్కారానికి వేగం పెంచాలి





**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 08:**

వార్షిక తనిఖీల్లో భాగంగా గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని మంథని పోలీస్‌స్టేషన్‌ను గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలు, కీలక రికార్డులు, కేసు ఫైళ్లను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు, కేసులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కేసులు, ఇతర వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, న్యాయస్థానాలతో సమన్వయంతో పనిచేస్తూ కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు రక్షణ కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్న ఏసీపీ, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. నేరాల నివారణకు నిరంతరం కృషి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో మంథని సీఐ బుద్దె స్వామి, ఎస్ఐ సందీప్ కుమార్ పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇళ్లే లక్ష్యం.. వరుస దొంగతనాలకు పాల్పడిన నిందితుడు అరెస్ట్

### పగటిపూట రెక్కీ.. రాత్రివేళ తాళాలు పగులగొట్టి చోరీలు

### భార్యతో పాటు మరో ముగ్గురితో కలిసి దొంగతనాలు.. బంగారం, నగదు తాకట్టు, విక్రయం

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 08:**

తాళం వేసి ఉన్న ఇళ్లను పగటిపూట పరిశీలించి, రాత్రివేళ తాళాలు పగులగొట్టి బంగారు ఆభరణాలు, నగదు దొంగిలిస్తూ వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని మంథని సీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం, రామగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ మంథని సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

**గస్తీలో పట్టుబడిన నిందితుడు**

ఆగస్టు 08న మరోసారి తాళం వేసిన ఇళ్లను పరిశీలిస్తూ నడుచుకుంటూ తిరుగుతున్న వనం రాము పోలీసుల కంటపడ్డాడు. రామగిరి ఎస్సై టి. శ్రీనివాస్ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తుండగా పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించిన నిందితుడిని పట్టుకున్నారు. సరైన సమాధానాలు ఇవ్వకపోవడంతో తనిఖీ చేయగా అతని వద్ద బటన్ కత్తి లభించింది. పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలు చేసేందుకు వచ్చినట్లు అంగీకరించడంతో పాటు గతంలో చేసిన పలు చోరీల వివరాలను వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.

**భార్యతో పాటు మరో ముగ్గురితో కలిసి చోరీలు**

జగిత్యాల జిల్లా తారక రామనగర్‌కు చెందిన వనం రాము (36), నరసింహ కుమారుడు. ఇతనికి కందెల అలియాస్ వనం కవితతో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహమైంది. గతంలో గ్రామాల్లో తిరుగుతూ తల వెంట్రుకలు సేకరించి విక్రయించేవాడు. ఆ ఆదాయం కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడినట్లు ఏసీపీ తెలిపారు. తన భార్య కవితతో పాటు జగిత్యాల రామనగర్‌కు చెందిన దాసరి రవి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన వనం పాపయ్య, అశ్వారావుపేటకు చెందిన తన చిన్న తమ్ముడు వనం నగేష్‌లతో కలిసి చోరీలకు పాల్పడేవాడని తెలిపారు. పగటిపూట వివిధ వాహనాల్లో గ్రామాల్లో తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను గుర్తించి, రాత్రివేళ అక్కడికి వెళ్లి తాళాలు పగులగొట్టి దొంగతనాలు చేసేవారు. గతంలో రాయికల్, జగిత్యాల ప్రాంతాల్లో కూడా చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

**పలు ప్రాంతాల్లో వరుస చోరీలు**

2025 అక్టోబర్ 10న కల్వచర్లలో తాళం వేసిన ఇంటి తాళం పగులగొట్టి రెండు బంగారు ఉంగరాలు, చిన్న ఉంగరం, బంగారు కడియం, చెవి కమ్మలు, రూ.40 వేల నగదు దొంగిలించారు. అనంతరం ఓదేడు వైపు వెళ్తూ మరో




ఇంటిలోకి ప్రవేశించి బంగారు గాజులు, నల్లపూసల దండ, బంగారు పెద్ద గొలుసు, మరో గొలుసుతో పాటు రూ.లక్ష నగదును అపహరించారు. 2025 నవంబర్ 18న ముత్తారం ప్రాంతంలో తాళం వేసిన ఇంటిలో చోరీకి ప్రయత్నించినా ఆభరణాలు, నగదు లభించలేదు. అనంతరం కల్వచర్లలో మరో ఇంటి కబోర్డు తాళం పగులగొట్టి రూ.15 వేల నగదు దొంగిలించారు. 2026 జనవరి 25న ధర్మారం మండలం దొంగతోటి గ్రామంలో తాళం వేసిన ఇంటిలోకి ప్రవేశించి బీరువాలోని బంగారు ఆభరణాలను చోరీ చేశారు. జనవరి 31న అద్దె కారులో కల్వచర్లకు వెళ్లి మరో ఇంటిలో చోరీకి ప్రయత్నించినా ఆభరణాలు, నగదు లభించలేదు. ఫిబ్రవరి 06న ధర్మారం మండలం పత్తిపాకలో తాళం వేసిన ఇంటిలోకి ప్రవేశించి బీరువాలోని వెండి, బంగారు ఆభరణాలను దొంగిలించారు. మార్చి 13న రత్నాపురంలో సుమారు 6 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.9,500 నగదును అపహరించారు. ఏప్రిల్ 15న దొంగతనం చేయాలనే ఉద్దేశంతో పెద్దపల్లి ప్రాంతంలో తిరుగుతుండగా పోలీసులు కనిపించడంతో రాము, అతని భార్య కవిత పారిపోయేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా రాము తప్పించుకున్నట్లు తెలిపారు. అదే సమయంలో రవి, పాపయ్య, నగేష్‌లు కల్వచర్లలో పోలీసులకు చిక్కేందుకు ప్రయత్నించినట్లు నిందితుడు వెల్లడించాడు. జూన్ 02న జూలపల్లి గ్రామంలో తాళం వేసిన ఇంటిలోకి ప్రవేశించి బీరువాలోని బంగారు ఆభరణాలను దొంగిలించినట్లు రాము అంగీకరించాడు.

**దొంగిలించిన ఆభరణాలు తాకట్టు.. కొంత విక్రయం**

ఓదేడు గ్రామంలో దొంగిలించిన నల్లపూసల గొలుసుతో పాటు కల్వచర్లలో చోరీ చేసిన బంగారు ఆభరణాలను జగిత్యాలలోని ముత్తూట్ ఫిన్‌కార్ప్‌లో తన పేరుతో తాకట్టు పెట్టినట్లు నిందితుడు వెల్లడించాడు. వాటి ద్వారా వచ్చిన నగదును ఎన్నికల్లో ఖర్చు చేసినట్లు తెలిపాడు. మరికొన్ని ఆభరణాలను జగిత్యాల టవర్ సర్కిల్‌లో నగల దుకాణం నిర్వహించే గంగారం అనే వ్యక్తికి విక్రయించినట్లు, అయితే ఆయన కొన్ని నెలల క్రితం మృతి చెందినట్లు పేర్కొన్నాడు. ఆభరణాల విక్రయం ద్వారా వచ్చిన డబ్బులో కొంత మొత్తాన్ని రవి, పాపయ్య, నగేష్‌లకు ఇచ్చి, మిగిలిన మొత్తాన్ని భార్య ఖర్చులు, జల్సాలకు వినియోగించినట్లు పోలీసులు తెలిపారు. ఓదేడు గ్రామంలో దొంగిలించిన రూ.లక్షతో పాటు గతంలో చోరీ చేసిన నగదును కలిపి ఆంధ్రప్రదేశ్‌లోని జంగారెడ్డిగూడెంకు చెందిన జగన్నాథం లక్ష్మణరావు వద్ద సెప్టిక్ ట్యాంకర్ కొనుగోలు కోసం రూ.2 లక్షలు చెల్లించినట్లు నిందితుడు వెల్లడించాడు. నిందితుడి నుంచి మరిన్ని వివరాలు సేకరిస్తున్న పోలీసులు.. చోరీలకు సంబంధించిన ఆస్తి రికవరీతో పాటు ఇతర నిందితుల పాత్రపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**పోలీసు సిబ్బందికి అభినందనలు**

నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన మంథని సీఐ బి. స్వామి, రామగిరి ఎస్సై టి. శ్రీనివాస్, పోలీసు కానిస్టేబుళ్లు డి. రమేష్, వి. అభిషేక్, బి. రాజ్‌కుమార్‌లను ఏసీపీ ఎం. రమేష్ అభినందించారు.

## ప్రజా సమస్యల పైసిపిఐ పోరు యాత్ర




**చెన్నూర్ నియోజక వర్గం ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 08:**

భారత కమ్యూనిస్టు పార్టీ జరుగుతున్న ప్రజా పోరు యాత్ర లో భాగంగా మూడవరోజు నేన్నెల మండల కేంద్రంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కేంద్రం కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి ,బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్ , బెల్లంపల్లి మండలం కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ దేశంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనలో ప్రజల జీవితాలు దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొంటు జీవనాలకు కొనసాగిస్తున్నారని, యువకులు ఉద్యోగాలు లేకుండా నిరుద్యోగులుగా మారుతున్నారని విద్య వైద్య రంగాలను ప్రైవేట్ కార్పొరేట్ వ్యక్తులకు అప్ప చెప్తూ ప్రజల ను ఆర్థికంగా నష్ట పరుస్తూ ప్రజలు అప్పుల పాలవుతున్నారు, ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ చేస్తూ దేశాన్ని ఒక గశీదరగోళ పరిస్థితులకు నెట్టివేయబడ్డది. ప్రభుత్వ ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సన్నద్ధం కావాలని సెప్టెంబర్ 1 ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో భారీ ఎత్తున జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు బో ల్లంపూర్ణిమ, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి రాజమౌళి, తాండూరు మండల కార్యదర్శి కో శీడు బానేష్, జిల్లా సమితి సభ్యులు జీ సినిమాలు, రత్నం రాజ్యం, నాయకులు బొంకూర్ రామచందర్, రత్నం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రొంపికుంటలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం





### చేనేత వృత్తిని కాపాడుకుంటూనే విద్యలో ఉన్నత శిఖరాలకు చేరాలి

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 08:**

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని కమాన్‌పూర్ మండల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో రొంపికుంటలోని పద్మశాలి భవన్‌లో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రామ్మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, రామగుండం కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి, శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానం డైరెక్టర్ కుందారపు శంకర్‌లను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. 2025–26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో 500 మార్కులకు పైగా సాధించిన ఉమ్మడి కమాన్‌పూర్ మండలంలోని రొంపికుంట, నాగారం, గొల్లపల్లి, సిద్ధిపల్లి, జూలపల్లి, కల్వచర్ల, నాగెపల్లి గ్రామాలకు చెందిన 14 మంది పద్మశాలి విద్యార్థులను వారి తల్లిదండ్రులతో కలిసి శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కల్వచర్లకు చెందిన వేముల చరత్ చంద్ర 576 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అదేవిధంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన పద్మశాలి కులబంధువులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చేనేత వృత్తిని కాపాడుకోవడంతో పాటు పిల్లలను విద్యలో ప్రోత్సహించి ఉన్నత శిఖరాలకు చేర్చాలని పిలుపునిచ్చారు. గత ఏడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న కుందారపు బాపు సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య, సాయిరి మహేందర్, డివిజన్ ఉపాధ్యక్షులు భీముని వెంకటస్వామి, మాజీ సర్పంచి, మాజీ జడ్పీటీసీ ఎల్లే రామ్మూర్తి, రామగిరి కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు బండారి సదానందం, జర్నలిస్టు మాటేటి కుమార్, జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు కూచన మల్లయ్య, మహర్షి ఓదెల పద్మశాలి మండల అధ్యక్షులు పర్ష రమేష్, సిద్ధిపల్లి సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్, చిన్న ఓదాల సర్పంచ్ నాగుల రాజయ్య, మాజీ కౌన్సిలర్ ములుకుంట్ల కృష్ణస్వామి, మాజీ సర్పంచులు రామ్ రాజశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ గుండేటి శ్రీమూర్తి, వార్డు సభ్యులు కొండి అనిల్, కనుకుంట్ల రాజేందర్, మానాల ప్రభాకర్, వేముల వెంకటేశం, మెరుగు శ్రీనివాస్ తదితర నాయకులు, పెద్ద సంఖ్యలో కులబంధువులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా లిటిల్ మాస్టర్స్ పాఠశాలలో బోనాల వేడుకలు

### సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల సందడి.. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 08:**

తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన సంప్రదాయ పండుగ బోనాలను రొంపికుంటలోని లిటిల్ మాస్టర్స్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. బోనాల పండుగ విశిష్టతను తెలియజేస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆకట్టుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను చిన్నారులకు పరిచయం చేయడంతో పాటు వాటి గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జంగిలి మల్లేష్ యాదవ్, కొయ్యడ కుమార్ యాదవ్, రజిత, కోమలత, స్వాతి, శృతి, భాగ్యలక్ష్మి, నిరోష, ప్రవళిక, అంజలి తదితరులు పాల్గొన్నారు.




## మృతి చెందిన కిరణ్ కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సహాయం

### ఆపదలో అండగా నిలిచిన కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 08:**

ఆపదలో ఉన్న విద్యార్థిని కుటుంబానికి అండగా నిలిచి కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు మానవత్వాన్ని చాటుకున్నారు. కల్వచర్లకు చెందిన మైలగని కిరణ్ ఆకస్మికంగా మృతి చెందడంతో, ఆయన కుమార్తె శాన్విక కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు కల్వచర్ల ఎంపీపీఎస్, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు ముందుకొచ్చారు. శాన్విక ప్రస్తుతం కల్వచర్ల ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తోంది. ఆమె కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రెండు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు సమష్టిగా రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విద్యార్థుల చదువుతో పాటు వారి కుటుంబాల సంక్షేమం పట్ల కూడా బాధ్యతగా ఉంటామని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలిపారు. కష్టకాలంలో విద్యార్థిని కుటుంబానికి చేయూతనందించిన ఉపాధ్యాయుల సేవాభావాన్ని పలువురు అభినందించారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులకు ఉన్న ఆత్మీయతకు ఈ సహాయం నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, దేవేందర్, వేణుగోపాల్, రవి, కిష్టయ్య, పద్మావతి, సాధన, దివ్య తదితరులు పాల్గొన్నారు.



## నూతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్

**చెన్నూరు నియోజకవర్గం ప్రతినిధి అర్జున సమాచారం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం ఇటీవల కేటాయించిన ఒక ఎకరం స్థలాన్ని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ మాజీ డీసీసీబీ చైర్మెన్ ఆడి బోజారెడ్డి కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన ఏర్పాట్లు, స్థలాన్ని చదును చేసే పనులు, మౌలిక వసతుల కల్పన, నిర్మాణ పనుల పురోగతి తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ, జిల్లా కాంగ్రెస్ పార్టీకి శాశ్వత చిరునామాగా నిలిచే ఈ నూతన కార్యాలయం పార్టీ కార్యకలాపాలకు మరింత ఊతమివ్వడంతో పాటు కార్యకర్తలకు అందుబాటులో ఉండే కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఆగస్టు నెలలోనే నూతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలోకి ప్రవేశించేలా నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, పార్టీ నాయకులు, నిర్మాణ బాధ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ సేవాదళ్ అఫ్సర్ ఖా న్డీసీసీ జనరల్ సెక్రటరీ శివాజీ కాంబ్లే ఇమ్రాన్ భైగ్ 26వ వార్డ్ అధ్యక్షులు జీషణ్ తదితర ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
సినిమా
CINEMA




## మూడు పాత్రల్లో విశాల్

# విశ్వరూపం.. 'మకుటం' ట్రైలర్ అదిరిపోయిందిగా!

కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ తొలిసారి దర్శకుడిగా మెగాఫోన్ పట్టి తెరకెక్కించిన చిత్రం 'మకుటం'. ఆర్.బి. చౌదరి సమర్పణలో ప్రతిష్టాత్మక సూపర్‌గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా ఆ సంస్థకు 99వ ప్రాజెక్ట్‌గా తెరకెక్కింది. విశాల్ సరసన అంజలి, దుషార విజయన్ కథానాయికలుగా నటించగా.. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలకు మంచి స్పందన లభించగా.. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది. సుమారు 2 నిమిషాల 45 సెకన్ల నిడివితో ఉన్న 'మకుటం' ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. యాక్షన్, కామెడీ, రొమాన్స్, ఎమోషన్, డ్రామా అంశాలను మేళవించి సినిమాను తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ముఖ్యంగా విశాల్ మూడు విభిన్నమైన షేడ్స్‌లో కనిపించడం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది.



# ఇప్పటివరకు చేయని కథ

ప్రస్తుతం సైన్స్ ఫిక్షన్ 'రాకా' సినిమాతో బిజీగా ఉన్నారు అగ్ర హీరో అల్లు అర్జున్. ముంబయిలో చిత్రీకరణ జరుగుతున్నది. ఈ సినిమా పూర్తయిన తర్వాత లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో అల్లు అర్జున్ ఓ సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అధికారిక ప్రకటన వెలువడింది. ప్రస్తుతం ప్రీపొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. డిసెంబర్‌లో ఈ సినిమా పట్టాలెక్కనుందని తెలుస్తున్నది. తాజాగా ఈ సినిమా కథాంశం గురించి ఆసక్తికరమైన అప్‌డేట్ బయటికొచ్చింది. పౌరాణిక, ఫాంటసీ అంశాలు కలబోసి సరికొత్త కథాంశమిదని, ఇప్పటివవరకు బన్నీ తన కెరీర్‌లో ఈ జోనర్‌లో సినిమా చేయలేదని వార్తలొస్తున్నాయి. అటు దర్శకుడు లోకేష్‌కు కూడా ఇది కొత్త జోనర్ చిత్రమేనని, అందుకే ఈ ప్రాజెక్ట్‌పై ఇద్దరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఫిల్మ్‌నగర్ టాక్. ఈ సినిమాలో ఓ బాలీవుడ్ అగ్ర హీరో కూడా భాగం కాబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. మరి వీటిలో నిజమెంతో తెలియాలంటే కొద్ది రోజులు వేచిచూడాల్సిందే.

# రామ్‌చరణ్‌కు జోడీగా?

కన్నడ సొగసరి రుక్మిణి వసంత్ తారాపథంలో దూసుకుపోతున్నది. ప్రస్తుతం ఈ భామ యశ్ 'టాక్సిక్', ఎన్టీఆర్ 'డ్రాగన్' వంటి భారీ చిత్రాల్లో నాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. 'కాంతార ఛాప్టర్-1' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో ఆమె పాపులర్ అయింది. అప్పటి నుంచి వరుసగా భారీ చిత్రాల్లో అవకాశాలు వరిస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం తెలుగులో ఈ భామ మరో ప్రతిష్టాత్మక చిత్రంలో నాయికగా ఖరారుకాబోతున్నదని వార్తలొస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. అగ్ర హీరో రామ్‌చరణ్ తన తదుపరి చిత్రాన్ని సుకుమార్ డైరెక్షన్‌లో చేయబోతున్న విషయం తెలిసిందే. 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. వచ్చే నెల లాంఛనంగా ప్రారంభించి..నవంబర్‌లో సెట్స్‌మీదకు తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం కథానాయిక అన్వేషణలో ఉన్న చిత్రబృందం పలువురు అగ్ర నాయికల పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. వారిలో రుక్మిణి వసంత్ ఖరారయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని ఫిల్మ్‌నగర్ టాక్. మరి ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే మేకర్స్ అధికారికంగా ధృవీకరించాల్సిందే.





# సందేశాత్మకంగా 'హుషార్ పిట్టలు'

అన్ను, వాసవి గణేషన్ జంటగా తెరకెక్కుతున్న చిత్రం 'హుషార్ పిట్టలు'. బిక్షు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి వెంకట్ యాదవ్ దర్శకుడు. ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకురానుంది. ట్రైలర్‌ను ఈ నెల 10న రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఏర్పాటు చేసిన సమావేశంలో దర్శకుడు మాట్లాడుతూ ...ట్రైలర్ చూసిన తర్వాత ఈ సినిమాకు మరింత పాజిటివ్ వైబ్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల విడుదల చేసిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించిందని, ప్రేక్షకులు పెట్టే డబ్బులకు వందశాతం న్యాయం చేసే సినిమా ఇదని నిర్మాత వెంకట్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సినిమా చూస్తూ కొన్ని సన్నివేశాల్లో భావోద్వేగాన్ని ఆపుకోలేక ఏడ్చానని, తన కెరీర్‌ను కూడా మలుపుతిప్పుతుందనే నమ్మకం ఉందని సంగీత దర్శకుడు చరణ్‌అర్జున్ అన్నారు.



# నీకోసం నేనుంటే..

బిగ్‌బాస్ ఫేమ్ డెమాన్ పవన్, రీతూచౌదరి కలిసి నటించిన 'బంగారం' ఆల్బమ్ సాంగ్ ఇటీవలే విడుదలైంది. ఈ పాటకు సోషల్‌మీడియాలో మంచి స్పందన లభిస్తున్నది. ఆకట్టుకునే నృతాలు, రొమాంటిక్ వైబ్‌తో మ్యూజిక్ ఛార్ట్స్‌లో ట్రెండ్ అవుతున్నది. ఈ పాటను అఫ్రోజ్ అలీ స్వరపరచడంతో పాటు సాహిత్యాన్ని అందించారు. సమీరా భరద్వాజ్‌తో కలిసి ఆయన ఈ గీతాన్ని ఆలపించారు. 'బంగారం నీకోసం నేనుంటే నాకోసం నువ్వుంటే చాలు కదే..నా గుండెల్లో దాపెట్టుకొని కళ్లోపెట్టి చూసుకుంటా రాణివలే' అంటూ రొమాంటిక్ ఫీల్‌తో ఈ పాట సాగింది. గురువారం జరిగిన సాంగ్‌లాంచ్ ఈవెంట్‌లో డెమాన్ మాట్లాడుతూ.. డీపీ క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందించిన ఈ పాటకు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, భవిష్యత్తులో తమ సంస్థ వెబ్‌సిరీస్‌లు, సినిమాలు నిర్మించాలని ప్లాన్ చేస్తున్నదని తెలిపారు. ఈ పాటలో భాగం కావడం ఆనందంగా ఉందని రీతూ చౌదరి పేర్కొన్నది. ఈ కార్యక్రమంలో గాయని సమీర భరద్వాజ్, సంగీత దర్శకుడు రంజిత్ రెడ్డి, కొరియోగ్రాఫర్ విజ్జు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలే నాణ్యమైన విద్యకు చిరునామా..

## విద్యార్థుల చేరికలు పెరుగుతున్నాయి -- జిల్లాకు రెండో స్థానం గర్వకారణం : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**అర్జున్ సమాచారం జులై 08 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

మంచిర్యాల, ఆగస్టు 07 :ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. దేశ స్థాయిలో విద్యా పురోగతిని అంచనా వేసే ప్రమాణాల్లో మంచిర్యాల జిల్లా రెండో స్థానాన్ని సాధించిన సందర్భంగా ఖమ్మం జిల్లా విద్యాశాఖ ప్రతినిధులు జిల్లాలో అమలవుతున్న ఉత్తమ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హాజీపూర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంతో పాటు పలు విద్యాసంస్థలను సందర్శించి అక్కడ అమలవుతున్న విధానాలను పరిశీలించారు. అనంతరం నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి విద్యా పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన వసతులు, పరిశుభ్రమైన తాగునీరు, పౌష్టికాహారం, మెరుగైన బోధన అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ కల్పిస్తూ జిల్లా, మండల స్థాయి అధికారులు తరచూ పాఠశాలలను సందర్శించి



పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిస్తూ వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గత విద్యా సంవత్సరంలో నాలుగు శాతం ఉన్న విద్యార్థుల చేరికలు ప్రస్తుతం ఆరున్నర శాతానికి చేరాయని, వాటిని ఎనిమిది శాతానికి పెంచే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. దాదాపు నాలుగు వేల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలను వీడి ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం విశేషమన్నారు. ప్రస్తుతం ప్రతిరోజూ డెబ్బై ఐదు నుంచి ఎనభై శాతం వరకు విద్యార్థుల హాజరు నమోదవుతోందని, దానిని తొంభై శాతానికి పెంచే చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. పాఠశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయుల హాజరుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, విధులకు గైర్హాజరైతే తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఆదివాసి బాలబాలిక విద్యకు దూరం కాకుండా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. పరిశుభ్రత, తాగునీరు, పౌష్టికాహారం, క్రమబద్ధమైన బోధన, తల్లిదండ్రుల భాగస్వామ్యం వంటి అంశాలే జిల్లాకు ఈ గుర్తింపు తీసుకొచ్చాయని చెప్పారు. విద్యారంగంలో మంచిర్యాల జిల్లా ముందంజలో నిలవడానికి ఉపాధ్యాయుల అంకితభావమే ప్రధాన కారణమని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆదివరాహస్వామి జయంతోత్సవాలను విజయవంతం చేయండి

**ఈనెల 23 నుంచి 26 వరకు వైభవంగా ఉత్సవాలు..**

**25న స్వామివారి కల్యాణ మహోత్సవం**



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 08**

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీ ఆదివరాహస్వామి క్షేత్రంలో ఈనెల 23 నుంచి 26 వరకు నిర్వహించనున్న జయంతోత్సవాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, కార్యనిర్వహణ అధికారి కాంతారెడ్డి, ప్రధాన అర్చకులు వరప్రసాదాచార్యులు కోరారు. శనివారం ఆలయ ప్రాంగణంలో జయంతోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు రోజులపాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, కల్యాణోత్సవం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 23న విష్ణుసహస్రనామ పారాయణం, అంకురార్పణ, రక్షాబంధనం, మృత్సంగ్రహణం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 24న నిత్యాభిషేకం, గోపూజ, ఆదివరాహ హోమం చేపట్టనున్నట్లు తెలిపారు. 25న స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 26న జయంతి సందర్భంగా అష్టోత్తర శతనామావళి, 108 కలశాలతో అభిషేకం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణతోపాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని, జయంతోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# 400 మీటర్ల పరుగు పందెంలో ఆనందికి స్వర్ణ పతకం

**జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన కమాన్‌పూర్ క్రీడాకారిణి నల్లవెల్లి ఆనంది**



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 08**

కమాన్‌పూర్ మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నల్లవెల్లి ఆనంది జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది. హనుమకొండలోని జేఎన్ఎం స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన ఐదో తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆనంది ప్రతిభ చాటింది. 18 సంవత్సరాల విభాగంలో నిర్వహించిన 400 మీటర్ల పరుగు పందెంలో 56 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణ పతకం సాధించింది.ఈ విజయంతో ఆనంది 21వ జాతీయ యువ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైంది. పంజాబ్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనుంది. కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి భారతి--శంకర్ దంపతుల రెండో కుమార్తె అయిన ఆనంది గతంలోనూ జాతీయ, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని పలు పతకాలు సాధించింది. తాజాగా రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సాధించి మరోసారి తన ప్రతిభను చాటుకుంది.ఆనంది జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో కమాన్‌పూర్ మండల ప్రజలు, కళాశాల అధ్యాపకులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీయస్థాయిలోనూ అద్భుత ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి, కమాన్‌పూర్ మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

**దివ్యాంగ చిన్నారుల మధ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం అభినందనీయం: తుమ్మ రాజ్‌కుమార్**

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 08**

అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అవసరమైన వారికి అన్నదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమమని యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్‌కుమార్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన రాజు జవంత్--రాధిక దంపతుల కుమార్తె డాక్టర్ కట్ట దీన ఒలివియా జ్యోతి పుట్టినరోజు సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునర్వాస కేంద్రంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తుమ్మ రాజ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పుట్టినరోజు వేడుకలను దివ్యాంగ చిన్నారుల మధ్య నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. చిన్నారుల మధ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న డాక్టర్ దీన ఒలివియా జ్యోతిని అభినందించారు. రానున్న రోజుల్లో యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాల్లో వైద్యురాలిగా సేవలందించాలని ఆమెను కోరారు.అనంతరం పునర్వాస కేంద్రంలోని చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దేశెట్టి రమేష్, కేంద్రం ఇన్‌చార్జి శ్రీనివాస్, సిబ్బంది సరస్వతి, కళ్యాణి పాల్గొన్నారు.



# మండల స్థాయిలోనే ప్రజావాణి.. ప్రజలకు వరప్రసాదం

**పాలకుర్తి మండల పరిషత్‌లో ప్రతి సోమవారం అర్జీల స్వీకరణ**

**కలెక్టరేట్‌కు వెళ్లే శ్రమ తప్పింది: సూర సమ్మయ్య**

**పాలకుర్తి:**

ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య అన్నారు.శనివారం పాలకుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లాల్సి వచ్చేదని, దీంతో సమయం వృథా కావడంతో పాటు ఆర్థిక భారం కూడా పెరిగేదని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మండల స్థాయిలోనే ప్రజావాణి నిర్వహించడం వల్ల ప్రజలకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని




పేర్కొన్నారు.ప్రభుత్వం జారీ చేసిన ప్రత్యేక జీవో ప్రకారం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పాలకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు కూడా అందుబాటులో ఉంటారని చెప్పారు.రెవెన్యూ సమస్యలు, కొత్త రేషన్ కార్డులు, వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లు తదితర స్థానిక సమస్యలపై ప్రజలు లిఖితపూర్వకంగా వినతిపత్రాలు సమర్పించవచ్చని సూర సమ్మయ్య తెలిపారు.ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం శాసనసభ్యులు శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆయన కోరారు. మండల ప్రజలందరూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూర సమ్మయ్య పిలుపునిచ్చారు.

# కాసిపేట కేకే ఓసీ అడ్డుకున్న గ్రామస్తులు

**ఇచ్చిన హామీలని అమలు చేయాలి**

**అర్జున్ సమాచారం నియోజకవర్గ ప్రతినిధి**

ఖని శీఎ అడ్డుకున్న గ్రామస్తులు.. దుబ్బ గూడెం గ్రామ నీ మోసం చేసిన సింగరేణి అధికారులు ఖఖ రాజ ముంపు గ్రామమైన =ఽ= దుబ్బగూడెం గ్రామ ప్రజలకు సింగరేణి అధికారులు గత మూడు సంవత్సరాలుగా ప్రతి సమావేశంలో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, ఇంటి నిర్మాణ అనుమతులు (ఫ్రీ పర్మిషన్) అందజేస్తామని హామీ ఇస్తూ వచ్చారు. ఆ హామీలకు సంబంధించిన వీడియో ఆధారాలు కూడా మా గ్రామ ప్రజల వద్ద ఉన్నాయి.అయితే, ఈరోజు సింగరేణి అధికారులు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఇవ్వడం సాధ్యం కాదని చెప్పడం గ్రామ ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసింది.=ఽ= ప్యాకేజీ కింద బీసీ కుటుంబాలకు రూ.7,61.000, ఎస్సీ కుటుంబాలకు రూ.8,11,000 మాత్రమే అందాయి. ప్రస్తుత నిర్మాణ వ్యయాలను దృష్టిలో ఉంచుకుంటే ఈ మొత్తంతో ఇల్లు పూర్తి చేయడం చాలా కష్టంగా ఉంది. ఫ్లాట్లపై రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఇస్తే బ్యాంకు రుణాలు పొందవచ్చని ప్రభుత్వ సమావేశాల్లో పలుమార్లు అధికారులు హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు ఆ హామీని అమలు చేయకపోవడం అన్యాయంగా ఉంది.అందువల్ల



ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని =ఽ= దుబ్బగూడెం గ్రామానికి ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల జారీ, ఇంటి నంబర్ల ఆన్‌లైన్ నమోదు, ఉచిత ఇంటి నిర్మాణ అనుమతులు త్వరగా కల్పించేలా జ5 రోడ్డు పూర్తి చేయగలరు.సంబంధిత అధికారులతో చర్యలు తీసుకోవాలని మా గ్రామ ప్రజల తరఫున మనవి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో కాసిపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బడవత్ నీలా, ఉప సర్పంచ్ బూరుగుపల్లి రమేష్ శ్రీను. శ్యామ్.తిరుపతి. సతీష్. దుబ్బగూడం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో శ్రీపాదరావు చిత్రపటాలు ఏర్పాటు చేయాలి

**గ్రామశాఖ అధ్యక్షులకు చిత్రపటాలను అందజేసిన తొట్ల తిరుపతి యాదవ్**

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 08:**

రామగిరి మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటాన్ని సగౌరవంగా ఏర్పాటు చేయాలని మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ సూచించారు. రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలో ఉన్న మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న పటేల్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటాలను మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులకు తొట్ల తిరుపతి యాదవ్ అందజేశారు. గ్రామశాఖ అధ్యక్షులు తమకు అందిన చిత్రపటాలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాలకు తీసుకెళ్లి సర్పంచ్‌లకు అందజేయాలని సూచించారు. ప్రతి పంచాయతీ కార్యాలయంలో చిత్రపటాన్ని సగౌరవంగా ఏర్పాటు చేసి, శ్రీపాదరావు ప్రజా జీవితంలో అందించిన విశిష్ట సేవలను భవిష్యత్ తరాలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు తండ్రి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా ఆయన ప్రజలకు విశిష్ట సేవలందించారని నాయకులు పేర్కొన్నారు.రామగిరి మండలంలోని అన్ని గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించి, సంబంధిత పంచాయతీ కార్యాలయాల్లో శ్రీపాదరావు చిత్రపటాలను సగౌరవంగా ఏర్పాటు చేసే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామమూర్తి, కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ అధ్యక్షులు బంధారి సదానంద్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదేలు, తీగల సమ్మయ్య, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గొర్రె నరేష్ యాదవ్, ఉప సర్పంచ్‌లు, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు, కమాన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబీర్ శీను పాల్గొన్నారు.

# ఎల్ వో సి చెక్కు అందజేత

**అర్జున్ సమాచారం. ఆగస్టు 8 /ముత్తారం.ప్రతినిధి.**

మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన గుర్రం వరలక్ష్మి మోకాలి చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని కోరగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.75 వేల ఎల్ఓసి మంజూరు చేయించారు. మంజూరైన 75 వేల ఎల్ వో సి చెక్కును మంత్రి శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గుర్రం వరలక్ష్మి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు చికిత్స కొరకు ఆర్థిక సాయం అందించిన మంత్రి శ్రీధర్ బాబుకు స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.